

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 210 పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 01 - జనవరి- 2024

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


# ద.కొరియా అధ్యక్షుడికి కోర్టు షాక్..వారెంట్ జారీ



సౌత్‌కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు అక్కడి కోర్టు షాక్ ఇచ్చింది.

ఎమర్జెన్సీ విధించిన కేసులో యోల్‌ను అరెస్టు చేసేందుకు వారెంట్ జారీ చేసింది.

సియోల్:సౌత్‌కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు అక్కడి కోర్టు షాక్ ఇచ్చింది. ఎమర్జెన్సీ విధించిన కేసులో యోల్‌ను అరెస్టు చేసేందుకు మిగతా 2లో

# భారీ సంస్కరణలు అత్యవసరం

హెచ్-1బీ వీసాలపై మాట మార్చిన మస్క్

హెచ్-1బీ వీసా విధానం విఫలమైంది



న్యూయార్క్ : హెచ్-1బీ వీసా విధానం విఫలమైందని టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ అభివర్ణించారు. ఇందులో భారీ సంస్కరణలు అవసరమని ఆయన స్పష్టం చేశారు. అమెరికాలో విదేశీ నైపుణ్య కార్మికులు పనిచేసేందుకు అనుమతించే ఈ విధానాన్ని రక్షించేందుకు యుద్ధానికి సైతం సిద్ధమని ప్రకటించిన కొన్ని రోజులకే ఎలాన్ మస్క్ నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. మిగతా 2లో

## మంత్రుల మార్పుపై.. పల్లా శ్రీనివాసరావు షాకింగ్ కామెంట్స్



- కూటమి ప్రభుత్వంలో బీసీలకు రక్షణ చట్టం ప్రవేశ పెట్టామని తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు.
- వైసీపీ దుర్మార్గులపై పోరాటం చేశామని చెప్పారు.
- 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిచి అధికారంలోకి వచ్చిందని అన్నారు.

విశాఖపట్నం: కూటమి ప్రభుత్వంలో బీసీలకు రక్షణ చట్టం ప్రవేశ పెట్టామని తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు.వైసీపీ దుర్మార్గులపై పోరాటం చేశామని చెప్పారు. 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిచి అధికారంలోకి వచ్చిందని అన్నారు. మిగతా 2లో

## పీఎస్ఎల్వి-సి 60 విజయవంతంపై
# సీఎం చంద్రబాబు హర్షం

శ్రీహరి కోట, ఇస్రో నుంచి ప్రయోగించిన పీఎస్ఎల్వి-సి 60 మిషన్ మరో మైలురాయిని చేరుకోవడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

కక్ష్యలో స్పేస్ డాకింగ్ ప్రయోగం విజయవంతం అవడం ఆర్బిటాల్ డాకింగ్‌లో భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తోందన్నారు.

స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) పేరిట జంట ఉపగ్రహాలను భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టి.. ఆపై వాటిని అనుసంధానం చేసే దిశగా చేపట్టిన ప్రయోగంలో తొలి ఘట్టాన్ని విజయవంతంగా పూర్తిచేసింది.

ఈ మిషన్‌లో భాగంగా ఎస్‌డీఎక్స్01 (ఛేజర్), ఎస్‌డీఎక్స్02 (టార్గెట్) ఉపగ్రహాలను నింగిలోకి తీసుకెళ్లిన ఇస్రో విజయాశ్వం పీఎస్ఎల్వీ-సీ60.. వాటిని 476 కిలోమీటర్ల దూరంలోని వృత్తాకార భూ కక్ష్యలో విజయవంతంగా విడిచిపెట్టింది.



పల్నాడు: పల్నాడు జిల్లా యల్లమందలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా సీఎం వెళ్లి..వారితో మాట్లాడారు. శారమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లి పింఛన్ నగుదును చంద్రబాబు అందజేశారు. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె కూమార్తెకు మంచి చదువు చెప్పించాలని అధికారులను ఆదేశించారు. నీటి కోచించి ఇప్పించాలని సూచించారు. శారమ్మ కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. లక్ష రుణం ఇప్పించాలని సూచించారు.మరో లబ్ధిదారుడు ఏడుకొండలు ఇంట్లోకి వెళ్లి సీఎం పలకరించారు. వారి ఇంట్లో స్వయంగా కాఫీ కలిపి ఏడుకొండలు కుటుంబ సభ్యులకు చంద్రబాబు అందించారు. వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఒకటో తేదీకి ఒకరోజు ముందుగానే ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్లను అందిస్తోంది. ఈ ఉదయం నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. 63,77,943 మంది లబ్ధిదారులకు పింఛన్ల కోసం రూ. 2,717 కోట్లను విడుదల చేసింది. ఈ ఉదయం నుంచి ఇప్పటి వరకు 90 శాతం మందికి పింఛన్లను పంపిణీ చేశారు. పల్నాడు జిల్లా యలమందలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా మిగతా 2లో

## ఏపీ హైకోర్టులో మాజీ మంత్రి పేర్నినానికి ఊరట



- ఏపీ హైకోర్టులో మాజీ మంత్రి పేర్నినానికి ఊరట దక్కింది.
- పేర్నినాని దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ హైకోర్టులో విచారణ జరిగింది.
- విచారణ సందర్భంగా సోమవారం వరకు పేర్నినానిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.
- తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

విజయవాడ: ఏపీ హైకోర్టులో మాజీ మంత్రి పేర్నినానికి ఊరట దక్కింది. పేర్నినాని దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ హైకోర్టులో విచారణ జరిగింది. విచారణ సందర్భంగా సోమవారం వరకు పేర్నినానిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. మిగతా 2లో

# ఆ ఘనత కాంగ్రెస్‌కే చెల్లింది

ఆర్పీల పెండింగ్ వేతనాలు ఇవ్వండి

పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను.. పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ సర్కార్

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో పనిచేస్తున్న 6000 మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న వారిని కాంగ్రెస్ ప్రభుత్వంపట్టించుకోకపోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ మాజీ మంత్రి టి.హరీష్ రావు ఎక్స్ వేదికగా విమర్శించారు.



హైదరాబాద్:పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో పనిచేస్తున్న 6000 మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న వారిని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ మాజీ మంత్రి టి.హరీష్ రావుఎక్స్ వేదికగా విమర్శించారు.ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించక పోవడం శోచనీయమన్నారు. మిగతా 2లో

## మన్మోహన్ సింగ్‌కు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత
# యూనస్ నివాళి



మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ సంతాపం వ్యక్తం చేశారు.

బంగ్లాదేశ్ : మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ సంతాపం వ్యక్తం చేశారు. మిగతా 2లో

# ఆ ఇబ్బందులు ఉన్నా పింఛన్లు ఇస్తున్నాం

పేదల కళ్లలో ఆనందం చూడాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు.



అమరావతి : పేదల కళ్లలో ఆనందం చూడాలన్నదే మిగతా 2లో

## ఇందిరా మహిళా శక్తి ద్వారా సంచార చేపల విక్రయ వాహనాలు



మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సంచార చేపల విక్రయ వాహనాలను సమకూర్చుతోంది.

హైదరాబాద్: మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మిగతా 2లో

## కేసీఆర్, కేటీఆర్‌ను ఇరికించింది హరీశ్ రావే



- హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లీజు అంశంపై విచారణ జరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.
- మాజీ మంత్రి హరీశ్ రావు తన మామ కేసీఆర్, బామ్మర్ది కేటీఆర్‌ను ఇరికించేందుకే ఓఆర్ఆర్ టోల్ లీజ్‌పై సిట్ వేయాలని అడిగారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మిగతా 2లో

కాంగ్రెస్ పాలకుల పాపం..విద్యార్థుల ఆకలి కేకలు

కాంగ్రెస్ అంటేనే మహనీయులను అవమానించడం

కేసీఆర్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు శిఖరాలు అధిరోహిస్తే.. కాంగ్రెస్ పాలనలో గుప్పెడన్నం కోసం రోదిస్తున్నారు..

లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ టాప్ లీడర్ రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం మొత్తం విషాదంలో ఉందని ఈ సమయంలో రాహుల్ గాంధీ వియాత్నం పర్యటన ఆశ్చర్యకరంగా ఉందని విమర్శించారు.

మంగళవారం ట్వీట్ చేసిన రాహుల్ గాంధీ.. దేశం కోసం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానించే డీఎన్ఏ కాంగ్రెస్ లోనే ఉందని దుయ్యబట్టారు.

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ పర్యటనపై కేటీఆర్ మండిపడ్డారు. దేశం కోసం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానపరిచే డీఎన్ఏ కాంగ్రెస్‌లోనే ఉందని అన్నారు.

హైదరాబాద్:లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ టాప్ లీడర్ రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మిగతా 2లో

## ఈ సమయంలో
# రాహుల్ వియాత్నం టూరా?



## కాంగ్రెస్ ఏడాది పాలన
# ప్రత్యక్ష నరకమే




తెలంగాణలో ఏడాది కాంగ్రెస్ పాలనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ట్విటర్ వేదికగా మరోసారి ఫైర్ అయ్యారు.

హైదరాబాద్: తెలంగాణలో ఏడాది కాంగ్రెస్ పాలనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ మిగతా 2లో

# పీఎస్ఎల్వి-సి 60 విజయవంతంపై సీఎం చంద్రబాబు హర్షం

లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. శారమ్మ అనే వితంతువు ఇంటికి వెళ్లి పింఛన్ నగదురు అందించారు. కరోనా సెకండ్ వేవ్ సమయంలో ఆమె భర్త చనిపోయాడు. వారి కుటుంబ పరిస్థితి గురించి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ చదువుతున్న శారమ్మ కూతురుకి నీట్ కోచింగ్ ఇప్పించాలని అధికారులకు సూచించారు. సెల్ ఫోన్ షాపు పెట్టుకుంటానన్న ఆమె కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. లక్ష రుణం, మరో రూ. 2 లక్షలు సబ్సిడీగా ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. మరో లబ్ధిదారుడు ఏడుకొండలు ఇంటికి వెళ్లిన చంద్రబాబు... వారి ఇంట్లో స్వయంగా కాఫీ తయారు చేశారు. ఏడుకొండలు కుటుంబ సభ్యులకు కాఫీ అందించారు. ఆ తర్వాత పెన్షన్ అందించారు.వారితో మాట్లాడారు. శారమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లి పింఛన్ నగదును చంద్రబాబు అందజేశారు. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె కూమార్తెకు మంచి చదువు చెప్పించాలని అధికారులను ఆదేశించారు. నీటి కోచించి ఇప్పించాలని సూచించారు. శారమ్మ కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. లక్ష రుణం ఇప్పించాలని సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. ఒకరోజు ముందే సీఎం చంద్రబాబు తో సహా మంత్రులు , ఎమ్మెల్యే లు అంతా వారి వారి నియోజకవర్గాల్లో నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.ఈ క్రమంలోనే ఇవాళ పల్నాడు జిల్లా యల్లమంద లో సీఎం చంద్రబాబు నాయుడు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామస్థులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా తలారి సారమ్మ ఇంటి వెళ్లి ఆమెకు వితంతు పింఛన్ అందజేశారు. ఆమె పిల్లలకు కూడా భవిష్యత్తులో మంచి చదువు చెప్పించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మరో లబ్దిదారుడు ఏడుకొండలు ఇంటికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలుకరించారు. అనంతరం స్వయంగా సీఎం టీ పెట్టి అందరికీ అందజేశారు. ప్రస్తుతం అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీంగా వైరల్ అవుతున్నాయి.కాగా, పెన్షన్ల పంపిణీలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5,402 మంది వితంతు పెన్షన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. భర్త చనిపోతే వెంటనే భార్యకు పెన్షన్ వచ్చేలా గతంలో ఉన్నట్లుగా 6 నెలలకు ఒకసారి కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నారు. అదేవిధంగా పెన్షన్ మంజూరు విధానంలో కూడా సర్కార్ స్వల్ప మార్పులు చేసింది. మూడు నెలల పాటు వివిధ కారణాలతో పెన్షన్ తీసుకోని 50 వేల మందికి సైతం ఇవాళ పెన్షన్ పంపిణీ చేస్తోంది.శ్రీహరి కోట, ఇస్రో నుంచి ప్రయోగించిన పీఎస్-ఎల్వి-సి 60 మిషన్ మరో మైలురాయిని చేరుకోవడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

ఈ మేరకు ఆయన సామాజిక మాద్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కక్ష్యలో స్పేస్ డాకింగ్ ప్రయోగం విజయవంతం అవడం ఆర్బిటాల్ డాకింగ్‌లో భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తోందన్నారు. ఇది మానవ సహిత అంతరిక్ష యానానికి, ఉపగ్రహాల మెయింటినెన్స్‌కు ఈ ప్రయోగం ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఈ మిషన్ సక్సెస్ కావడంతో చంద్రయాన్ 4, చంద్రుని నమూనాలతో తిరిగి రావడం, భారతీయ అంతరిక్ష స్టేషన్ వంటి లక్ష్యాలకు మరింత చేరువ చేసిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.కాగా అంతరిక్ష పరిశోధనల్లో ఇస్రో మరో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) పేరిట జంట ఉపగ్రహాలను భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టి.. ఆపై వాటిని అనుసంధానం చేసే దిశగా చేపట్టిన ప్రయోగంలో తొలి ఘట్టాన్ని విజయవంతంగా పూర్తిచేసింది. ఈ మిషన్‌లో భాగంగా ఎస్‌డీఎక్స్01 (ఛేజర్), ఎస్‌డీఎక్స్02 (టార్గెట్) ఉపగ్రహాలను నింగిలోకి తీసుకెళ్లిన ఇస్రో విజయాశ్వం పీఎస్ఎల్వీ-సీ60.. వాటిని 476 కిలోమీటర్ల దూరంలోని వృత్తాకార భూ కక్ష్యలో విజయవంతంగా విడిచిపెట్టింది. ఆ కక్ష్యలో విడివిడిగా తిరుగుతున్న ఈ ఉపగ్రహాలను కొద్దిరోజుల తర్వాత సంక్లిష్ట విన్యాసంతో ఇస్రో శాస్త్రవేత్తలు అనుసంధానం (డాకింగ్) చేయనున్నారు.

# ఈ సమయంలో రాహుల్ వియాత్నం టూరా?

మొదటి పేజీ తరువాయి

మృతితో దేశం మొత్తం విషాదంలో ఉందని ఈ సమయంలో రాహుల్ గాంధీ వియాత్నం పర్యటన ఆశ్చర్యకరంగా ఉందని విమర్శించారు. మంగళవారం ట్వీట్ చేసిన రాహుల్ గాంధీ.. దేశం కోసం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానించే డీఎన్ఏ కాంగ్రెస్ లోనే ఉందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అంటేనే మహనీయులను అవమానపరచడం అన్నారు. పీవీకి కాంగ్రెస్ చేసిన అవమానాన్ని ప్రజలు మరిచిపోరన్నారుగురుకులాల్లో విద్యార్థుల ఆకలి కేకలు కాంగ్రెస్ పాలకుల పాపమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు.అన్నపూర్ణ నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా ! కోటీ 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలా ! అంటూ కేటీఆర్ మండిపడ్డారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూలంగా ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలసలు, అంబలికేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపామని పేర్కొన్నారుఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్రా అని ఆకలికేకలా ! అని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభ చాటిన విద్యార్థులు .. నేడు గుప్పెడన్నం కోసం గుండెలవిసేలా రోదించడమా ! సిగ్గు సిగ్గు ఇది పాలకుల పాపం విద్యార్థులకు శాపమని కేటీఆర్ దుయ్యబట్టారు. రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దూషణలు కొనసాగుతూనే ఉన్నాయి. గురుకుల పాఠశాలలో సరైన భోజనం లేక విద్యార్థులు అల్లాడిపోతున్నారంటూ మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో అన్నపూర్ణగా నిలిచిన తెలంగాణలో నేడు ఆకలికేకలు వినిపిస్తున్నాయని విమర్శించారు. గురుకులాల్లో చదువుకుని ఎంతో ఎత్తుకు ఎదిగిన విద్యార్థులు.. నేడు ఆకలి బాధతతో అల్లాడిపోతున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. "అన్నపూర్ణ నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా ! కోటీ 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలా ! దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూలంగా ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలసలు, అంబలికేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల కేసీఆర్ గారి పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపాం. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్రా అని ఆకలికేకలా ! పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభ చాటిన విద్యార్థులు .. నేడు గుప్పెడన్నం కోసం గుండెలవిసేలా రోదించడమా ! సిగ్గు సిగ్గు.. ఇది పాలకుల పాపం. విద్యార్థులకు శాపం. జాగో తెలంగాణ జాగో" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ పర్యటనపై కేటీఆర్ మండిపడ్డారు. దేశం కోసం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానపరిచే డీఎన్ఏ కాంగ్రెస్‌లోనే ఉందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మహనీయులను అవమానపరచడం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం మొత్తం విషాదంలో మునిగిపోయిన ఈ సమయంలో.. రాహుల్‌గాంధీ వియత్నాం పర్యటనకు వెళ్లడం ఆశ్చర్యకరంగా ఉందని కేటీఆర్ అన్నారు. గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ చేసిన అవమానాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు. తమ పార్టీ, దేశం కోసం తమ జీవితాలను ధారపోసిన మహనీయులను అమానించడం కాంగ్రెస్‌కు అలవాటే అని విమర్శించారు.కాంగ్రెస్ సర్కార్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర



విమర్శలు గుప్పించారు. అన్నపూర్ణ వంటి నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా అని ఆవేదన వ్యక్తం చేశారు. 1.50 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డలు ఆర్తనాదాలు చేస్తున్నారని అన్నారు.దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూలంగా ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలసలు, అంబలి కేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపామని గుర్తు చేవారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్రా అని ఆకలి కేకలు వినిపించే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. కానీ ఇప్పుడు అదే విద్యార్థులు గుప్పెడన్నెం కోసం నేడు గుండెలవిసేలా రోదిస్తున్నారు.. సిగ్గు సిగ్గు అని విమర్శించారు. ఇది పాలకుల పాపం కానీ.. విద్యార్థులకు శాపంగా మారిందని చెప్పారు. జాగో తెలంగాణ జాగో అని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఆ ఘనత కాంగ్రెస్‌కే చెల్లింది



చేశారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేకపోవడం సిగ్గుచేటన్నారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంలోనైనా ఆర్పీల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్ రావు డిమాండ్ చేశారు.మరోవైపు మాజీ మంత్రి హరీష్‌రావు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పేదరిక నిర్మూలన సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఇవ్వకపోవడంపై ఆయన మండిపడ్డారు. ఆరు నెలలుగా జీతాలు రాక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని.. అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మిన్నకుండా ఉండటంపై మాజీ

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6000 మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని ఎద్దేవా మంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హరీష్‌రావు ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయమన్నారు.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6000 మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని విమర్శించారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేకపోవడం సిగ్గుచేటన్నారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అయినా ఆర్పీల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6 వేల మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు.పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అయినా ఆర్పీల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కేసీఆర్, కేటీఆర్‌ను ఇరికించింది హరీశ్ రావే



మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ : హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లీజు అంశంపై విచారణ జరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మాజీ మంత్రి హరీశ్ రావు తన మామ కేసీఆర్, బామ్మర్ది కేటీఆర్‌ను ఇరికించేందుకే ఓఆర్ఆర్ టోల్ లీజ్‌పై సిట్ వేయాలని అడిగారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.హరీశ్ రావు అసెంబ్లీలో కోరడంతోనే సీఎం రేవంత్ రెడ్డి సిట్ ఏర్పాటు. చేశారన్నారుఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో దొంగలు దొరికారని మంత్రి చెప్పారు. ఓఆర్ఆర్ టోల్ లీజ్‌లో అవకతవకలు కూడా బయటపడతాయన్నారు. ఇప్పటికే ఈ ఫార్ములా రేసు కేసులో ఒకరో ఇద్దరో జైలుకి పోతారని, ఓఆర్ఆర్ ఎపిసోడ్‌లో కూడా జైలుకి వెళతారన్నారు. ఆర్ఆర్ఆర్‌కి ఆరేళ్లు ఆలస్యమైందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.ఇప్పుడు టెండర్ల ప్రక్రియ కూడా ప్రారంభమైందన్నారు. మార్చిలో ఆర్ఆర్ఆర్ పనులు ప్రారంభ మవుతాయ న్నారు.ఆర్ఆర్ఆర్ కోసం ఢిల్లీలో ఉండి ఎంతో కృషి చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 2017లో ఆగిపోయిన ప్రాజెక్టుకు తమ కృషి వల్ల ముందడుగు పడిందన్నారు. ఆర్ఆర్ఆర్ మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, దీనికి సహకరించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.టెండర్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆర్ఆర్ఆర్ పనులకు కీలక ముందడుగు పడినట్లయిందన్నారు. ఈ నేపథ్యంలో ఇందుకు కృషి చేసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సీఎం రేవంత్ అభినందించారు. ప్రత్యేకంగా ఫోన్ చేసి మాట్లాడారు. అందుకు కోమటిరెడ్డి బదులిస్తూ.. మీ చొరవ, కృషి, సహకారం, సలహాలతోనే ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పట్టాలెక్కిందని రేవంత్ రెడ్డిని ప్రశంసించారు.

## ఆ ఇబ్బందులు ఉన్నా

# పింఛన్లు ఇస్తున్నాం

మొదటి పేజీ తరువాయి



సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా సుంకిరెడ్డిపాలెంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నా ప్రతి నెలా ఒకటో తారీఖున పింఛన్లను అందజేస్తున్నామని అన్నారు. నిరుపేదల కళ్లలో ఆనంద చూడాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా భర్త చనిపోయిన మహిళలకు వెంటనే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులు నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసే వారి ఆరోపించారు. ఆ అభాగ్యులను పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఫైర్ అయ్యారు. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిజమైన లబ్దిదారుల ఇంటికి నేరుగా పింఛన్ చేరుతోందని మంత్రి వీరాంజనేయ స్వామి తెలిపారు.

# ద.కొరియా అధ్యక్షుడికి కోర్టు షాక్..వారెంట్ జారీ

మొదటి పేజీ తరువాయి

వారెంట్ జారీ చేసింది. ఆయనను అదుపులోకి తీసుకునేందుకు వారెంట్ జారీ చేయాల్సిందిగా దర్యాప్తు అధికారులు తాజాగా కోర్టును కోరారు.పోలీసుల విజ్ఞప్తిని కోర్టు అంగీకరించింది. దీంతో యోల్‌ను త్వరలోనే అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. యోల్ డిసెంబర్3న దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించడం సంచలనం రేపింది. ప్రస్తుతం ఈ కేసులో అధ్యక్షుడిని పోలీసులు,రక్షణ మంత్రిత్వశాఖ,అవినీతి నిరోధక శాఖల అధికారులతో కూడిన సంయుక్త బృందం విచారిస్తోంది.ఇప్పటికే ఈ కేసులో మూడుసార్లు పిలిచినప్పటికీ యోల్ విచారణకు హాజరుకాకపోవడంతో పోలీసులు కోర్టును అరెస్ట్ వారెంట్ కోరారని సమాచారం. విచారణలో నేరం రుజువైతే ఆయనకు జీవిత ఖైదు లేదా మరణశిక్షవిధించే అవకాశం ఉంది. మరోవైపు దేశంలో మార్షల్‌లా విధించినందుకు ఆయనకు వ్యతిరేకంగా విపక్షాలు పార్లమెంట్‌లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి.తీర్మానానికి అనుకూలంగా 204 మంది ఓటేయగా 85 మంది మాత్రమే వ్యతిరేకించారు. దీంతో యోల్ తన అధ్యక్ష అధికారాలను, ప్రధానమంత్రికి అప్పగించాల్సి ఉంటుంది. తీర్మానం కాపీని పార్లమెంట్ రాజ్యాంగ కోర్టుకు పంపుతుంది. యోల్ భవితవ్యాన్ని రాజ్యాంగ కోర్టు 180 రోజుల్లోపు తేలుస్తుంది.

# భారీ సంస్కరణలు అత్యవసరం

మొదటి పేజీ తరువాయి

వచ్చే జనవరిలో ఏర్పడనున్న ట్రంప్ ప్రభుత్వంలో భాగస్వాములు కాను న్న ఎలాన్ మస్క్, భారతీయ-అమెరికన్ టెక్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి హెచ్-1బీ వీసా కార్యక్రమాన్ని ఇదివరకే బలపరిచారు. ఇమిగ్రేషన్ విషయంలో ట్రంప్ మద్దతుదారులతో కూడా వారు ఇటీవల ఘర్షణపడ్డారు. తాను యజమానిగా ఉన్న సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వచ్చిన ఒకపోస్టుపై ఎలాన్ మస్క్ ఆదివారం స్పందించారు.దక్షిణాఫ్రికా నుంచి హెచ్-1బీ వీసాపై వలస వచ్చిన ఎలాన్ మస్క్.. హెచ్-1బీ వీసా విధానం విఫలమైందని, దీనికి భారీ సంస్కరణలు అవసరమని తాను భావిస్తున్నానని స్పష్టం చేశారు. ప్రపంచానికి చెందిన అత్యున్నత నైపుణ్యానికి అమెరికా గమ్యస్థానం కావాలని, అయితే హెచ్-1బీ వీసాతో ఆ పని జరగదని ఓ ఎక్స్ యూజర్ చేసిన వ్యాఖ్యలకు మస్క్ ఈ విధంగా స్పందించారు. విఫలమైన విధానాన్ని ఎలా సరిచేయవచ్చో కూడా మస్క్ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వీసా రావడానికి అవసరమైన కనిష్ఠ వేతనాన్ని గణనీయంగా పెంచాల్సి ఉంటుందని, దీని వల్ల దేశీయంగా లభించే ఉద్యోగుల కన్నా విదేశీ ఉద్యోగులను తీసుకోవడం చాలా ఖరీదుగా మారుతుందని మస్క్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ఏడాది పాలన ప్రత్యక్ష నరకమే

మొదటి పేజీ తరువాయి

ట్విటర్ వేదికగా మరోసారి ఫైర్ అయ్యారు.హైడ్రాతో అరాచకాలు మూసీతో మూటలు నింపే ప్రణాళికలు కాంట్రాక్టర్ల దోపిడీ కథలు నీటిమూటలైన మాటలు అంటూ విమర్శించారు. ఆయా సమస్యలకు సంబంధించిన వీడియోలు, ఫోటోలను పోస్టు చేశారు.ఏం చూసింది ఏడాది కాలంలో తెలంగాణ? 12 నెలల ప్రత్యక్ష నరకం తప్ప అంటూ విమర్శలు గుప్పించారు. రైతుల రోదనలు ఆటోవాలాల ఆత్మహత్యలు.. ఆడబిడ్డల ఆక్రందనలు.. నిరుద్యోగుల నిరాశ, నిస్పృహలు.. పసి పిల్లల అన్నంలో పురుగులు కాంగ్రెస్ పాలన వైఫల్యాలు అంటూ బండి సంజయ్ మండిపడ్డారు

## ఇందిరా మహిళా శక్తి ద్వారా

# సంచార చేపల విక్రయ వాహనాలు

తాజాగా సంచార చేపల విక్రయ వాహనాలను సమకూర్చుతోంది. మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశా లతో ఈ వాహనాలను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సిద్ధం చేస్తోంది. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల ద్వారా పలు వ్యాపారాలను ప్రారంభింపజేయనున్నారు. జిల్లాకు ఒకటి చొప్పున మొత్తం 32 వాహనాలను మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా తయారు చేయి స్తున్నారు. ఒక్కో వాహనానికి రూ. 10 లక్షలు ప్రభుత్వం సమకూరుస్తోంది. జనవరి 3న వాహనాలను మంత్రి సీతక్క ప్రారంభించను న్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి మత్స్య యోజన పథకంతో అనుసంధానం చేసి.. 60 శాతం సబ్సిడీతో రూ. 4 లక్షలకే మహిళా సంఘాలకు ఈ వాహనాలు అందజేస్తారు. ఈ సబ్సిడీ మొత్తాన్ని సైతం బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలుగా సెర్ప్ ఇప్పించనుంది. గచ్చిబౌలిలోని నిథమ్ ఇన్‌స్టిట్యూట్‌లో మహిళా సంఘాల సభ్యులకు సంచార చేపల విక్రయానికి సంబంధించిన శిక్షణను సెర్ప్ ఆధ్వర్యంలో ఉచితంగా అందించనున్నారు.

## మన్మోహన్ సింగ్‌కు బంగ్లాదేశ్

# తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్ నివాళి

ఈ మేరకు మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఢాకాలోని భారత హైకమిషన్‌ను సందర్శించిన యూనస్.. అక్కడ మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం అక్కడి సంతాప పుస్తకంలో సంతాప సందేశాన్ని కూడా రాశారు.మన్మోహన్ సింగ్ మరణించిన విషయం తెలిసిందే. ఈనెల 26న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో శనివారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. కేంద్రం అధికార లాంఛనాలతో ఆయనకు తుది వీడ్కోలు పలికింది. మన్మోహన్ పెద్ద కూతురు ఉపిందర్ సింగ్ తన తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన అస్తికలను కుటుంబ సభ్యులు యమునా నదిలో కలిపారు. మజ్జు కా తిలా గురుద్వారా సమీపంలోని అష్ట్ ఘాట్ వద్ద సిక్కు సంప్రదాయాలను అనుసరించి ఆదివారం ఆయన అస్తికలను నదిలో నిమజ్జనం చేశారు.

# ఏపీ హైకోర్టులో మాజీ మంత్రి పేర్నినానికి ఊరట

ఏపీ హైకోర్టులో మాజీ మంత్రి పేర్నినాని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ముందస్తు బెయిల్ కోరుతూ లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. పౌరసరఫరాల సంస్థకు సంబంధించిన కేసులో పేర్ని నానిని ఏ6గా మచిలీపట్నం పోలీసులు చేర్చారు.పేర్ని నాని పై కూటమి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. పేర్ని నాని కుటుంబమే లక్ష్యంగా అక్రమ కేసులు పెడుతోంది. రికవరీ మొత్తం చెల్లించినా వదలకుండా వేధింపుల పర్వానికి తెరతీసింది. పేర్ని నాని సతీమణి జయసుధకు ముందస్తు బెయిల్ రాగానే మరోసారి నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే కోటి 68 లక్షలు పేర్ని నాని కుటుంబం చెల్లించింది. మరో కోటి 67 లక్షలు రికవరీ చెల్లించాలంటూ జయసుధకు కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ నోటీసులు పంపించారు. జయసుధకు ముందస్తు బెయిల్ రాగానే పేర్ని నానిని ఏ6గా కేసులో పోలీసులు చేర్చారు.కాగా, ఈ కేసులో మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) సతీమణి జయసుధకు ముయిదస్తు బెయిల్ మంజూరు చేస్తూ మచిలీపట్నంలోని 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎస్.సుజాత సోమవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కాగా పేర్ని జయసుధ కేసులో మచిలీపట్నం రూరల్ పోలీసులు సోమవారం రాత్రి నలుగురి ని అరెస్టు చేశారు. గోడౌన్ మేనేజర్ మానస తేజ, సివిల్ సప్లయిస్ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, లారీ డ్రైవర్ మంగారావు, లారీ డ్రైవర్ స్నేహి తుడు ఆంజనేయులును అరెస్టు చేశారు. వీరికి జడ్జీ 12 రోజులు రిమాండ్ విధించారు.మాజీ మంత్రి పేర్నినానికి ఏపీ హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్ట్‌లో మంగళవారం విచారణ జరిగింది. సోమవారం (జనవరి6) వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను న్యాయస్థానం సోమవారానికి వాయిదా వేసింది. రేషన్ బియ్యం మాఫీ కేసులో పేర్నినానిని పోలీసులు 6 వ నిందితుడిగా చేర్చారు. కాగా.. మచిలీపట్నం రేషన్ బియ్యం మాయం కేసులో పేర్నినానిపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పేర్నినానిని ఏ 6గా చేర్చుతూ కృష్ణా జిల్లా బందరు తాలుక పోలీస్ స్టేషన్‌లో కేసు ఫైల్ అయ్యింది. దీంతో ఏక్షణమైనా మాజీ మంత్రి అరెస్ట్ ఖాయం అనే వార్తలు వచ్చాయి. దీంతో పేర్నినాని పరారీలో ఉన్నట్లు తెలిసింది. అయితే అనూహ్యంగా పేర్నినాని హైకోర్టును ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఈరోజు ఉదయం హైకోర్టులో పేర్నినాని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.పేర్ని నాని తరపున న్యాయవాదలు ఈ పిటిషన్‌ను మూవ్ చేశారు.

## మంత్రుల మార్పుపై..

# పల్లా శ్రీనివాసరావు షాకింగ్ కామెంట్స్

మొదటి పేజీ తరువాయి

సీఎం చంద్రబాబు బీసీల పక్షపాతి.. బీసీకి చెందిన విజయానంద్‌ను ఏపీ సీఎస్‌గా నియమించారని చెప్పారు. రాష్ట్ర డీఐజీ కూడా బీసీయే..ఎన్నో పదవులు బీసీ సామాజిక వర్గాలకు ఇచ్చారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని..ఉన్నత పదవులను బీసీలకు కేటాయిస్తుందని అన్నారు. ఇవాళ(మంగళవారం) విశాఖపట్నంలోని టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... బీసీలను జగన్ హయాంలో అణగదొక్కారు..అంతా రెడ్డి సామాజిక వర్గానికే ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు.వైసీపీ హయాంలో బీసీ నాయకులను అణగదొక్కే ప్రయత్నం చేశారని విమర్శించారు. వైసీపీ హయాంలో అమర్నాథ్ గౌడ్‌ను చంపారని బీసీ నాయకులను హింసించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మంత్రి పదవి కంటే తనకు ఏపీ టీడీపీ అధ్యక్ష పదవి చాలా గొప్పదని చెప్పారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విషయంలో తప్పుడు ప్రచారాలను స్వయంగా ఖండించారన్నారు. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు టీడీపీ కంట్రోల్లో ఉండదని.. వాటి మీద తాను ఎలా స్పందిస్తానని ప్రశ్నించారు. అసమర్థత, అవినీతి, ఆరోపణలు మీద తప్ప మంత్రుల మార్పు కూటమి ప్రభుత్వంలో ఆ ఆలోచన ఉండదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థలో నాలుగేళ్ల వరకు పదవి కాలం ఉంటుంది కనుక ..ఆ సమయం పూర్తి అయిన తర్వాత ఆలోచన చేస్తామని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం హామీ త్వరలో నిలబెట్టుకుంటామని మాటిచ్చారు. ఇప్పటికే ఇదే అంశంపై ఒక కమిటీ చేశామని.. నివేదిక ప్రకారం ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉగాది నుంచి అమలు చేస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలు త్వరలోనే వెల్లడిస్తామని ప్రకటించారు. వైసీపీ నేతలు చాలా మంది కూటమి పార్టీల్లో చేరడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. కూటమి పార్టీలు మాట్లాడుకుని నిర్ణయాలు తీసుకుంటాయని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# వైభవంగా పాఠశాల వార్షికోత్సవం




తొండూరు (కదిలించే వార్త) డిసెంబర్ 31 : తొండూరు ఉన్నత పాఠశాల 62 వ వార్షికోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం పాఠశాల వ్యవస్థాపకులు మఠం గంగిరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభావేదిక ను దాత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి. వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. సాయంత్రం పూర్వ ఉపాధ్యాయులు ,విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రాంగణం కళకళ లాడింది. పిమ్మట విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి

# పులివెందులలో మెగా జాబ్ మేళాలి

2000 మందికి ఉపాధి అవకాశాలు

నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 31 : నిరుద్యోగ యువతి యువకులు పులివెందులలో నిర్వహించబోయే జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి అవకాశాలు పొందాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం, చుట్టుపక్కల నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ది. 05-01-2025 (ఆదివారం) ఉదయం 09:00 గంటల నుండి మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుంది. కావున నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరడమైనదిని తెలియజేస్తూ రండి..జాబ్ మేళాలో పాల్గొనండి.. ఉద్యోగ కల సహకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు జాబ్ మేళా నిర్వహించు ప్రదేశం పులివెందులలోని గవర్నమెంట్ హై స్కూల్, అహోబిలాపురం, గాంధీ సర్కిల్ (నాలుగు రోడ్ల కూడలి) పులివెందుల లో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరణ




పులివెందుల(కదిలించే వార్త) డిసెంబర్ 31 : పులివెందుల పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆ సంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ ఆవిష్కరించారు. ఆయనతోపాటు అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్, శ్రీరంగనాథ ఆలయ మాజీ చైర్మన్ యార్య వెంకటసుబ్బయ్యలతోపాటు బలిజ సంఘ పెద్దలు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ దేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్లను రూపొందించి అందులో సంఘీయులకు సంబంధించిన వివరాలను పొందుపరచడం, పంచాంగ రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి సంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ సోపాల వీరా, ప్రధాన కార్యదర్శి రాచనేని %×% ఆంజనేయులు, కడియాల జనార్ధన్. శ్రీరామ్, బత్తిన నాగశేఖర్, వెంకటనారాయణ, సాగర్ బాబు, దరిమిశెట్టి బాబు, అల్లం చిన్నరంగనాయకులు, సాయి, శేషు, చలపతి, వెంకటేష్, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా



పులివెందుల(కదిలించే వార్త) డిసెంబర్ 31 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరియు పులివెందుల పట్టణ ప్రజలకు ప్రజా ప్రతినిధులకు నాయకులకు అధికారులకు మైనారిటీ సోదర సోదరీమణులకు శ్రేయోభిలాషులకు అభిమానులకు పాత్రికేయులకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సంవత్సరం కలిగించిన బాధలు కష్టాలు, నష్టాలు అన్నింటిని ఈ కొత్త సంవత్సరంలో అధిగమించి మీ ఇంటిల్లిపాది సుఖ సంతోషాలను ఆరోగ్య ఐశ్వర్యాలను విజయాలను ప్రతి ఒక్కరూ అందుకోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ నూతన సంవత్సర వేడుకలు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంతోషంగా సంబరాలు జరుపుకోవాలని శు భాకాంక్షలు తెలియజేశారు.

# పింఛన్దారుల ముఖంలో ఆనందం చూడడమే కూటం ప్రభుత్వ లక్ష్యం

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల కాలంలో

ఒక్కరోజు ముందస్తుగా మూడోసారి పింఛన్ పంపిణీ

టిడిపి పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 31 : రాష్ట్రవ్యాప్తంగా పింఛన్దారుల ముఖంలో ఆనందం చూడడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేయడం జరుగుతుందని కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల కాల వ్యవధిలో మూడుసార్లు ఒక్కరోజు ముందుగా పింఛన్ పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా పింఛన్దారులకు ఎటువంటి ఆటంకం కలవకుండా పెన్షన్ టెన్షన్ లేకుండా చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తుందని, పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడవ నెల పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతుందని, కోడికూత కూయక ముందే గత ప్రభుత్వ హయాంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా పింఛన్ పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే వారు ఈరోజు వాలంటీర్ వ్యవస్థ లేక పోయినప్పటికీ సచివాలయ ఉద్యోగ వ్యవస్థతో అర్హత కలిగిన పింఛన్ దారులు ఉదయం నిద్రలేవకముందే ఇంటి ముందరకు వచ్చి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వము దేనిని, కూటమి ప్రభుత్వం చేసిన మేలు చెప్పుకోవడానికి మాకు పెన్షన్ల పంపిణీ ఓ వేదికల ఉందని, కానీ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం అసెంబ్లీకి వెళ్లడం మానేసి, విద్యుత్ చార్జీలు పెంచుతున్నామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయడం విడ్డురంగా ఉందని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యుత్ వ్యవస్థలను విచ్చినం చేయడం వల్లే చార్జీలు పెంచాల్సి వచ్చిందని ఆయనకు తెలియదా అని ప్రశ్నిస్తూ, ఆయన్ను పులివెందుల ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపారు, ఇలా చార్జీలు పెంచారంటూ కార్యాలయాల ముందు ఆందోళన చేసే బదులు ఆయన చెప్పుకునేది ఏమైనా ఉంటే అసెంబ్లీకి వెళ్లి చెప్పాలి, అసెంబ్లీకి వెళ్లకపోవడం వల్ల మిగిలిన పదిమంది ఎమ్మెల్యేలు ఆందోళనకు గురవుతున్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఆవేదన చెందుతున్నారు.కాబట్టి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలు కూడా చెప్పాలి. ఇలా అవస్తవాలు చెప్పడం ఇకనైనా మానుకోవాలని హితువు పలికారు ఈ కార్యక్రమంలో పింఛన్ పంపిణీ దారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పేదలు పస్తులుండరాదనే సీఎం తపన.

\- కాలవ శ్రీనివాసులు.



నెమకల్లు (కదిలించే వార్త) డిసెంబర్ 31 : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని బొమ్మనహాల్ మండలం నెమకల్లు గ్రామంలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి సామాన్యుడికి ప్రగతి ఫలాలు అందించాలని సీఎం నిత్యం తపన పడుతుంటారన్నారు. ప్రతి పేదవాడు ఆనందంగా ఉండాలి, ఆకలితో ఉండకూడదనే ఆయన ఆలోచన ప్రశంసనీయం. ఇదే గ్రామంలో గత నెల ముఖ్యమంత్రి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వారిలో 43 మందికి ఈనెల కొత్తగా ఫించన్లు అందచేయడం జరుగుతోందన్నారు. ప్రజల కోసం ఇంతగా పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం మన రాష్ట్ర ప్రజానీకం చేసుకొన్న గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. ఏరాష్ట్రంలో జరగని విధంగా, ఎవ్వరు చేయని విధంగా మన రాష్ట్రంలో చంద్రబాబు చేస్తున్నారన్నారు. పింఛన్లు పొందుతున్న వారు ఎవరి మీద ఆధారపడకుండా తమ కాళ్ళమీద నిలబడ్డామనే విశ్వాసం, భరోసాతో బతుకు తున్నారన్నారు. ప్రతినెలా ఒకటో తేదీ కంటే ముందే నేరుగా ప్రజల ఇంటి ముంగిటికే వెళ్లి ఫించన్లు అందించటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియచేశారు.

### ఆదర్శ గ్రామంగా నెమకల్లు...

చంద్రబాబు ఈ గ్రామానికి రావడంతో గ్రామ భవిషత్ మారబోతోందన్నారు. ఆదర్శ వంతమైన గ్రామంగా తీర్చిదిద్దటానికి ... గ్రామంలో బిసి బాలుర ఆశ్రమ పాఠశాల, రూ. 3.75కోట్లతో ఆంజనేయ స్వామి ఆలయ ఆధునీకరణ చేస్తామన్నారు. సిమెంట్ రోడ్లు, మురికి కాల్వలు, అర్హులైన వారందరికీ పక్కా ఇండ్లు, ఇంటిపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ఫలకాల ఏర్పాటు చేస్తామన్నారు. ఇతరాత్ర మౌళిక సదుపాయాలతో జిల్లాలోనే ఓ ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమంగా ముందుకు తీసుకెళ్తాం

: తాను ఎక్కడికి వెళ్లినా నా ఆలోచన నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉంటుంది

: రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

: వజ్రకరూరు మండలం రూపానాయక్ తాండాలో స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను పంపిణీ చేసిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్.









అనంతపురం,(కదిలించే వార్త) డిసెంబర్ 31 : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమంగా ముందుకు తీసుకెళ్లడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మంగళవారం ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని వజ్రకరూరు మండలం రూపానాయక్ తాండా (వెంకటాంపల్లి పెద్ద తాండా) గ్రామంలో ఒకరోజు ముందుగానే లబ్ధిదారుల ఇంటి వద్దకే స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ ల సొమ్మును రాష్ట్ర ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ముందుగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని మంత్రి తనిఖీ చేశారు. పాలు తాగారా, భోజనం చేశారా అంటూ చిన్నారులతో మంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం గ్రామంలో పెన్షన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామమంతా పర్యటిస్తు గ్రామంలో రోడ్డుపై నీటి ప్రవాహం ఉండడంతో ఎందుకిలా రోడ్డుపై నీరు ప్రవహిస్తోందని ప్రజలను అడిగి తెలుసుకుని, వెంటనే డ్రైనేజీ నిర్మాణానికోసం ఎన్ఆర్ఈజిఎస్ కింద ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పూర్తికాగా, క్యూరింగ్ పూర్తి అయినా రోడ్డుపై మట్టి ఎత్తిన తర్వాతే బిల్లులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం గ్రామంలోని బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ దేవాలయంలో పూజలు చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలు, నమ్మకంతో ఏర్పడిందన్నారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి మంచి విజయాన్ని ప్రజలు అందించారని, ఇలాంటి విజయం అందించేందుకు 30 ఏళ్లు పట్టిందన్నారు. రాష్ట్రానికి మంత్రి అయినా ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి తాను కూలీగానే పనిచేస్తానని మరోసారి స్పష్టం చేశారు. అధికారం ప్రజలకు ఉపయోగపడే ఆయుధం కావాలన్నారు. గత ప్రభుత్వం అప్పుల కుంపటి ఇచ్చిపోయారని, దానిని సరి చేసేందుకు ఉదయం, రాత్రి కూడా పనిచేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా చాలా కష్టపడి పని చేస్తున్నారన్నారు. రైతులు, యువకులు, మహిళలు, ప్రజలు తమ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వారి ఆశలు నెరవేర్చేలా పనిచేస్తున్నామన్నారు. రాయలసీమకు నీళ్లు వస్తే తప్ప భవిష్యత్తులో అభివృద్ధి జరగదని భావించి నీటిని తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తుందని, రోడ్లు బాగుంటే అభివృద్ధి బాగుంటుందని, ప్రతి రోడ్డుని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చేందుకు హంద్రీనీవా కాలువపై స్పష్టమైన ప్రకటన చేయబోతున్నామన్నారు. 30 ఏళ్లుగా రాజకీయంగా ఉరవకొండ నియోజకవర్గం నన్ను ఆదుకుందని, దానిని తాను మరువనని, తాను ఎక్కడికి వెళ్లినా నా ఆలోచన నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉంటుందన్నారు. ప్రతి పల్లెను, గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, తాగు, సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించడంతోపాటు చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉరవకొండ నియోజకవర్గంలో కొద్ది రోజుల కింద జాబ్ మేళా పెట్టామన్నారు. రూపా నాయక్ తాండా గ్రామంలో పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసం చాలామంది అర్జీలు పెట్టుకున్నారని, అందరికీ ఉపయోగపడేలా, సౌకర్యవతంగా ఉండేలా స్థలాలు అందిస్తామని, ఇక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కూడా సాయం చేస్తుందని, ఇందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్సి శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి మరియు ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ అదిశేష నాయుడు, ఎంపిపి రమాదేవి, సర్పంచ్ కొర్ర శివాజీ, వెంకటాంపల్లి సర్పంచ్ కమలమ్మ, ఎంపీడీవో వరప్రసాద్, ఈవోఆర్డి దామోదర్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు ఉమామహేశ్వర్ రెడ్డి, లీలేష్ రావు, దామనాయక్, గన్నేనాయక్, బాలునాయక్, హనుమేష్, సర్వేయర్ వంశీ, పంచాయతీ సెక్రెటరీ మురళీమోహన్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విలేకర్లకు స్వీట్స్ పంపిణీ

వైసిపి మండల కన్వీనర్ బి రవీంద్రారెడ్డి




తొండూరు (కదిలించే వార్త) డిసెంబర్ 31 : ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైసిపి మండల కన్వీనర్ భూమిరెడ్డి రవీంద్రారెడ్డి మంగళవారం మండలంలోని మల్లెల గ్రామంలో తన స్వగృహంలో పత్రికా విలేకరులకు ముందస్తుగా ఒకరి నొకరు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుకున్నార్ను అనంతరం పత్రికా విలేకరులకు స్వీట్ బాక్స్ లు పంపిణీ చేశార్ను కార్యక్రమంలో విలేకరులు శ్రీనువాసులు యాదవ్ సాక్షి కాసిం ఈనాడు భాస్కర రెడ్డి సాయంకాలం వాసుదేవ రెడ్డి జన ప్రగతి నాగేంద్ర ప్రభాత వార్త వాసుదేవ ఆచారి ఆంధ్రప్రభ పాల్గొన్నార్ను

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 31 : జిల్లా ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి 2025 నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా తెలియజేస్తూ ప్రజల ఆనందాల 2025 సంవత్సరం ప్రతి ఇంట నూతన సంవత్సరములు సుఖ సంతోషాలు, సంపద సమృద్ధి కావాలని ఆకాంక్షిస్తూ, కూటమి ప్రభుత్వ సహకారంతో కొన్ని నెలలలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కృషి చేస్తోందని, నూతన సంవత్సరంలో రాష్ట్ర జిల్లాల వారీగా మరియు నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు దీవెనలు చంద్రబాబుకు అందిస్తారని ఆశిస్తూ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త డిసెంబర్ 31 కడప జిల్లా నియోజకవర్గ మండల తెలుగు ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు పత్రిక ముఖంగా తెలియజేస్తూ2025 ప్రతి ఇంటింటా ఆనందాలు కాంతులు వెల్లి విరియాలని అన్ని ప్రాంతాల అన్ని సామాజిక వర్గాలు వారికి దైవానుగ్రహం కలిగి నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి ఎటువంటి కష్టాలు లేకుండా భగవంతుడు ఆశీర్వదించాలని పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో మళ్లీ ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర వేడుక లాగా మళ్లీ జగనన్న అధికారంలోకి వస్తారని, ప్రతి ఒక్కరు సంబరాలు చేసుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, జగనన్న పాలిట రాష్ట్ర ప్రజలు భగవంతుడు ఉన్నాడు ఆశీర్వదిస్తారు తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాఠశాల వార్షికోత్సవానికి ఆహ్వానం



తొండూరు (కదిలించే వార్త) డిసెంబర్ 31 :తొండూరు మండల పరిధిలోని తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని ఈ నెల 31న నిర్వహి స్తున్నట్లు ప్రధానోపా ధ్యాయుడు సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఆరేళ్ల కిందట 200 లోపు ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 365కి చేరిందన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులను ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మొక్కలతో నూతన సంవత్సరాన్ని స్వాగతిద్దాం

ప్లాస్టిక్ రహిత సమాజంగా రూపుదిద్దుదాం.

పచ్చని మొక్కలతో పలకరించుకుందాం

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,



పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 31 :మొక్కలతో నూతన సంవత్సరాన్ని స్వాగతిద్దమని, ప్లాస్టిక్ రహిత సమాజంగా రూపుదిద్దాలని, పచ్చని మొక్కలతో పలకరించు కుందామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పిలుపునిచ్చారు. ముందస్తు పులివెందుల నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా 'ప్రాణం లేని బొకే కన్నా,ప్రాణం ఉన్న మొక్కే ముద్దని' విలువైన వస్తువులు, కానుకలు, గిఫ్ట్ ల ఇచ్చే బదులుగా పచ్చని మొక్క లతో శుభాకాంక్షలు తెలుపుకోవాలని అన్నారు. జె.వి.వి. ఆధ్వర్యంలో పి.సనావుల్లా, జాతీయ సమాచార కార్యదర్శి, జన విజ్ఞాన వేదిక.. రూపొందిన "పచ్చదనంతో పలకరింపు..."గ్రీట్ విత్ గ్రీన్" అనే పోస్టర్ లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జె.వి.వి. తలపెట్టిన పచ్చదనంతో పలకరింపు, గ్రీట్ విత్ గ్రీన్ అనే కార్యక్రమం సమాజ హితమని , పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న కృషిని అభినందించారు. ప్రతి ఒక్కరూ ఈ నూతన సంవత్సరం శుభ సందర్భంగా ఒక మొక్క ను బహుమతి గా ఇవ్వాలని తద్వారా జీవరాశులకు, మనుషులకు అవసరమైన ప్రాణ వాయువు లభించి మానవ సమాజానికి మేలు చేసినవారు అవుతారని పెర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జె.వి.వి. జన విజ్ఞాన వేదిక నాయకులు.. యస్.యం.డి. యూనస్ , మహ్మద్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడి రసూల్ సేవలు మరువలేనివి

## పదవి వీరమణ సన్మాన సభలో వక్తలు



అనంతపురం(కదిలించే వార్త) డిసెంబర్ 31 :వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అబ్దుల్ రసూల్ సేవలు మరువలేనివి అని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలో బుడ్డప్ప నగర్ లో ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం లో ఏడి అబ్దుల్ రసూల్ పదవి విరమణ సన్మాన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు శాఖల జిల్లా అధికారులు, దివ్యాంగులు, హిజ్రాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ. అబ్దుల్ రసూల్ కింది స్థాయి ఉద్యోగి గా ఉద్యోగం చేరి విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ, ఉత్తమ అవార్డులు అందుకుంటూ అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతి పొందారని, దాదాపు 39 సంవత్సరాలు సర్వీసులో బాగా పనిచేసి మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. అబ్దుల్ రసూల్ గారు గొప్ప మానవతావాది ఎవరికి హాని చేయని వ్యక్తి.ఆయన పదవీ విరమణ పొందిన తర్వాత ఆయు ఆరోగ్యాలతో కుటుంబ వా సభ్యులతో కలిసి జీవించాలని కోరారు. అనంతరం ఏడి అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ.నేను నా 39 ఏళ్ల సర్వీసులో బాగా పనిచేశానని, అందుకు గుర్తింపుగా పది ఉత్తమ అవార్డులు అందుకున్నానన్నారు. తన సర్వీసులో తనకు సహకరించిన జిల్లా కలెక్టర్లకు, ఇతర శాఖల జిల్లా అధికారులకు, ప్రజా సంఘాల నాయకులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామచంద్ర రెడ్డి, అగ్రికల్చర్ జెడి ఉమా మహేశ్వరమ్మ ఆల్ ఇండియా రేడియో స్టేషన్ డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, చేనేత జౌళి శాఖ ఏడి బసవరాజు, ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ నుండి రజిత, హౌసింగ్ పీడీ శైలజ, డిస్టిక్ ఆర్టికల్చర్ ఆఫీసర్ నరసింహ, ఏపీ ఎంఐపి పిడి రఘునాథరెడ్డి,, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరెడ్డి, డివిఈవో వెంకటరమణ నాయక్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ లక్ష్మీనరసయ్య, డిసిఒ ఉదయశ్రీ, బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కన్వీనర్ సంగీత కుమారి , జిల్లా గ్రంధాలయ సెక్రెటరీ రమ, డిపిఆర్ఓ గురుస్వామి, ఐసిడిఎస్ కూడేరు ప్రాజెక్టు సిడిపిఓ శ్రీదేవి, విహెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్నతో పాటు పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, దివ్యాంగులు, బందరీలు, తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 3, 2025న బహిరంగ విచారణ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, (కదిలించే వార్త) డిసెంబర్ 31 : షెడ్యూల్డ్ కులముల ఉప వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి డా, జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో జనవరి 3, 2025న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ప్రజల అభిప్రాయాలను బహిరంగ విచారణలో స్వీకరించడం జరుగుతుందని, జనవరి 3, 2025న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగనున్న బహిరంగ విచారణలో జిల్లాలోని అన్ని ఎస్సి కులాల సంఘాల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, తమ అమూల్యమైన అభిప్రాయాలు, వినతులు సమర్పించవచ్చని తెలిపారు.

# పరిటాల సునీత ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఎంపీడీవో



రాప్తాడు (కదిలించే వార్త) డిసెంబర్ 31 : రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండల నూతన ఎంపిడిఓ గా బాధ్యతలు తీసుకున్న పి.చంద్రమౌళి , వెంకటాపురంలోని నివాసంలో,



రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ని, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ తో పాటు మండల టీడీపీ నాయకులను గౌరవపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా చూడడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలని సునీతమ్మ , శ్రీరామ్ సూచించడం జరిగింది.

# సింగనమల నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



గార్లదిన్నె (కదిలించే వార్త) డిసెంబర్ 31 : సింగనమల నియోజకవర్గం ప్రజలకు 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మంగళవారం కదిలించే వార్త కు ఒక ప్రటకనలో తెలిపారు. నియో జకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు తీసుకురావాలని కోరారు. కొత్త సంవత్సరం అందరికీ చిరస్మరణీయం కావాలని, ప్రతి ఇంటి సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటూ పేరుపేరున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# పులివెందుల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

## అందరికీ మంచి జరగాలని వైయస్సార్సీపి శ్రేణులు ఆకాంక్ష



పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 31 : నూతన సంవత్సరం 2025 ప్రజలందరికీ ఆనందాల సంవత్సరం కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, జి సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ లు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 2025లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని అభిలషించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించినప్పుడే మెరుగైన సమాజం సాధ్యమవుతుందని, ఆ దిశగా అందరూ ముందుకు నడవాలని తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త సంవత్సరం ప్రేరణనిస్తుందని తెలిపారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు కోరి నాగరాజు



కనేకల్ (కదిలించే వార్త) డిసెంబర్ 31 : కొత్తగా వస్తున్న ఈ సంవత్సరం 2025 జనవరిలో అడుగుపెడుతున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతూ అందరు సంతోషంగా ఉండాలని అలాగే రానున్న రోజుల్లో మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విజయ డంక మ్రోగించాలని ఈ కూటమి ప్రభుత్వం పడగొట్టి ఢిల్లీ ఎర్రకోట పైన మన కాంగ్రెస్ జెండాను మళ్లీ ఎగురవేయాలని మన రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీలో చేరి మన పార్టీని బలోపేతం చేసి అందరూ కలిసి మన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పేరుపేరునా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మీ కోరి నాగరాజు కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు.

# ప్రస్తుత వైస్ ఛాన్సలర్ అవగాహన లేక సుషుప్తావస్థ లో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పాలన

### నిద్రావస్థలో అన్ని కీలక విభాగాలు.

### డా. హెచ్ రామచంద్ర , అధ్యక్షులు , రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్



అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 31 :దిన దిన గండం నూరేళ్ళా య్యుష్షు అన్నట్లు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అధికారుల తీరు విశ్వవిద్యాలయ పురోగతికి ప్రతిబంధకంగా మారింది. చిన్న విషయాల పట్ల నిర్ణయం తీసుకోకుండా దాటవేసే ధోరణి, అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థులు పాలిట శాపంగా మారు తున్నాయి. విశ్వవిద్యాలయం అధికారుల తీరు బేజారు పుట్టిస్తున్నాయి. ప్రజలు తమకున్న సమస్యలు విన్నవి ంచుకోవడానికి ప్రజాదర్బార్, స్పందన, గ్రీవెన్స్ ఫైల్ క్లియరెన్స్ అని పలు కార్యక్రమాలు చేస్తూ వచ్చిన అర్జీలు నమోదు చేసుకుంటూ ప్రజలకు జవాబుదారిగా ఉంటుంది.కానీ చదువుకున్న మేధావులు ఉన్న విశ్వవిద్యాలయంలో అర్జీ ఇస్తే అంతే సంగతి. వచ్చిన అర్జీలకు సమాధానం చెప్పరు. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ప్రవర్తిస్తారు. కొన్ని విషయాలు నోరు మాట్లాడుతుంది నొసలు వెక్కిరిస్తుంది అన్న చందాన వ్యవహరిస్తుంటారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ వచ్చి ఐదు నెలలవుతోంది, విశ్వవిద్యాలయంలో సమస్యలు తిష్ట వేసి ఎక్కడికక్కడ స్తంభించి ఉన్నాయి. ఈమెకు చట్టాలు రూల్స్ అవగాహన లేక విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంది

### ప్రతి విషయానికి దాటవేసే ధోరణి కనిపిస్తుంది.

అన్ని విభాగాలు ఒక్కరి తో నడుపుతున్నారు. ఎకనామిక్స్ విభాగంలో ఒకే ఒక్క ప్రొఫెసర్ ఆయనే బోధకుడు, ఆయనే డీన్ ఆయనే రెక్టార్, ఇక మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ లో ఒకే ఒక్క ప్రొఫెసర్ ఆమె డీన్, ఆమె విభాగాధిపతి, రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్, ఇక జియాలజీ డిపార్ట్మెంట్ లో అదే పరిస్థితి ప్రిన్సిపాల్, డీన్, పాలకమండలి సభ్యురాలు ఇలా ప్రతి ఒక్కరూ నాలుగైదు భాధ్యతలు తీసుకొని ఏది సక్రమంగా నిర్వహించలేక అన్నీ పెండింగ్ లో పెడుతున్నారు. తీవ్రమైన అధ్యాపక కొరతతో విశ్వవిద్యాలయం ఉంటే ఇటీవల డిప్యూటేషన్ పేరుతో కంప్యూటర్ విభాగంలో పనిచేస్తున్న పి దేవరాజును రిలీవ్ చేసి సమగ్ర శిక్ష కార్యాలయంలో ఏపీసి గా పంపి విశ్వవిద్యాలయముకు ప్రభుత్వ చర్యలు శాపంగా మారింది ఉన్నది తక్కువ అధ్యాపకులతో పని చేయించే పరిస్థితి ఇంచార్జ్ వైస్ ఛాన్సర్ కొరవడింది ఈ విధంగా విశ్వవిద్యాలయం గాడిదప్పి పేద విద్యార్థుల కు శాపంగా మారింది ఈ విధానం మారాలి 2022 లో పరిశోధన విద్యార్థులు ఎక్స్టెన్షన్ ఫీజు కట్టి విభాగంలో సినాప్సిస్ సబ్మిట్ చేయడానికి వెళితే అక్కడ గైడ్ సస్పెండ్ కావడం వలన అనుమతించలేదు. తరువాత వస్తే టైం అయిపోయింది అని చెబుతున్నారు. 2021 నుంచి పరిశోధన గ్రంథాలను సమర్పించుకోవడం జరుగలేదు. విశ్వవిద్యాలయం నుంచి ఎలాంటి సమాధానం ఉండదు. 2011 లో చేరిన విద్యార్థులు విశ్వవిద్యాలయం. ఉపకులపతి నేను కేవలం తాత్కాలిక ఉపకులపతి వచ్చే వీసీ చూసుకుంటారు అని ఆరునెలల నుంచి దాటవేసే ధోరణి. ఉపకులపతిని కలువగా మీరు నా చుట్టూ ప్రదిక్షణ చేయకుండా వెళ్లి రీ రిజిస్ట్రేషన్ చేసుకుని మూడు నెలల్లో మీ థీసిస్ సబ్మిట్ చేసి కొమ్మని సెలవిచ్చారు. పరిశోధన విద్యార్థులు డీన్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ శోభలత గారుని కలువగా అది సాధ్యపడదు, అవగాహన రాహిత్యంతో.తప్పుడు నిర్ణయాలతో తాము పైనుంచి కిందికి దిగి వచ్చినట్లు మానవత్వం లేకుండా సమాధానం ఇస్తుంది

### మీరు ఆరు సెమిస్టర్లు వేచి ఉండాలి అదనంగా ఇంకో పరీక్ష రాయాలని ఉచిత సలహా సెలవిచ్చారు.

కానీ సకాలంలో పూర్తికాని విద్యార్థులతో ఫైన్ వసూలు చేసి డెడ్ లైన్ ఇస్తే సరిపోతుంది. దీనికి ఉన్నత విద్య కౌన్సిల్ నుంచి యూజీసీ నుంచి పర్మిషన్ అక్కర్లేద ఇది కూడా కనీస అవగాహన లేక అస్తవ్యస్త పాలన జరుగుతుంది ఈ అధికారుల అవగాహన రాహిత్యంతో చేస్తున్న పాలనను రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి నాగభూషణ రాష్ట్ర స్టీరింగ్ వైస్ చైర్మన్ వలగొండ రామకృష్ణ జిల్లా గౌరవాధ్యక్షుడు కోటిమల్లేసు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, (కదిలించే వార్త) డిసెంబర్ 31 :జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఇసుక డంప్ నుండి మాత్రమే ఇసుక తీయడం జరుగుతుందని, ఈ డంప్ సిసి కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని, చెకోపోస్టుల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం చింతపల్లి వేబ్రిడ్జ్ నుండి 328 ట్రిప్పులలో 1 వేయి 312 మెట్రిక్ టన్నుల ఇసుకను 47 వేల 468 రూపాయలకు విక్రయించడం జరిగిందని, కొల్లూర్ వద్ద ఉన్న 3 వేబ్రిడ్జ్ ల నుండి 78 ట్రిప్పులలో సుమారు 2 వేల 340 మెట్రిక్ టన్నుల ఇసుకను 8 లక్షల 77 వేల 500 రూపాయలకు విక్రయించడం జరిగిందని, ఒక టిపులో దాదాపు 30 మెట్రిక్ టన్నుల ఇసుక ఉంటుందని, అంతకు మించి ఉన్నట్లయితే అన్లోడింగ్ చేయడం జరుగుతుందని, ఒక కిలో ఇసుక కూడా నిబంధనలకు మించి లోడింగ్ చేయడం జరుగలేదని తెలిపారు. ఓవర్ లోడ్ తో ఇసుక తరలిస్తున్న అంశంలో 2023 సంవత్సరంలో 32 కేసులు నమోదు చేసి 10 లక్షల 77 వేల 120 రూపాయలు, 2024 సంవత్సరంలో 4 కేసులు నమోదు చేసి 2 లక్షల 12 వేల 360 రూపాయలు జరిమానా రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఒక లారీ పట్టుబడినట్లయితే 1 లక్ష రూపాయలు, ట్రాక్టర్ అయితే 25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. 2023 సంవత్సరంలో 139 ట్రిప్పులలో తరలిస్తున్న 556 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 16 వేల 680 రూపాయలు, 2024 సంవత్సరంలో 686 ట్రిప్పులలో తరలిస్తున్న 2 వేల 744 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 74 వేల 88 రూపాయలు జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఇసుక డంప్, తరలింపు, వివరాల నమోదు వంటి అన్ని అంశాలు పారదర్శకంగా జరుగుతున్నాయని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఇసుకను నిబంధనలకు లోబడి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎక్కడైనా ఇసుక అక్రమంగా తరలించినట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించవచ్చని, తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, చెన్నూరు మడలం అక్కెపల్లి, నెన్నెల మండలం ఖర్జి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ల ద్వారా జిల్లాలోని స్థానిక అవసరాలకు ఇసుకను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. వార్తాపత్రికలు, న్యూస్ ఛానళ్లలో ఇసుక అక్రమ రవాణాపై వివిధ కోణాలలో వార్తలు వస్తున్నాయని, ఒక్కసారి ప్రజలలోకి వెళ్ళిన వార్తను తిరిగి తీసుకోలేమని, పాత్రికేయులు బాధ్యతగా వ్యవహరించి ఈ అంశంపై నిజ నిర్ధారణ చేసుకొని, పూర్తి ఆధారాలతో వార్తలు ప్రచురించాలని, ప్రసారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత పోలీసుల బాధ్యత

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలి

### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి

### పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ





మందమర్రి, (కదిలించే వార్త) డిసెంబర్ 31 : ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, ప్రజల భద్రతే పోలీసుల బాధ్యత అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని మందమర్రి సిఐ కార్యాలయం, పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆయన మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపిఎస్ తో కలిసి తనిఖీ చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయనకు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి, స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో అప్లోడ్ చేసి రిసిప్ట్ ఇవ్వాలని, వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని లాక్ అప్ రూమ్, రైటర్ రూమ్, రికార్డ్స్ రూమ్ లను పరిశీలించారు. అనంతరం సర్కిల్, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పరిశీంచారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి మాట్లాడుతూ, శాంతి భద్రత నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,





ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ప్రజలు సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు వెంటనే స్పందిస్తూ, బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలన్నారు. ప్రజలు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఏలాంటి సమస్య, సందేహాలు, సలహాలు, సూచనలు అడిగే లాగా ప్రజలకు వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి ఏ రవి కుమార్, మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముందుగానే సంక్రాంతి వచ్చింది

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





పెనుకొండ(కదిలించే వార్త) డిసెంబర్ 31 : రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, పెన్షన్ దారులకు ముందుగా సంక్రాంతి వచ్చిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. స్పౌజ్ పెన్షన్లతో పాటు గత రెండు మూడు నెలల నుంచి పెన్షన్లు తీసుకోని వారికి ప్రస్తుత నెల పెన్షన్ కలిపి చెల్లిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. పెనుకొండ పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి పంపిణీ చేశారు. ముందుగా మారుతీనగర్ లో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. అనంతరం మండలంలో ఆడదాకులపల్లిలో పింఛన్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. బుధవారం నూతన సంవత్సరం కావడంతో, ముందుగానే మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్లు పంపిణీచేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఇందులోభాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 63,77,943 మంది పెన్షన్ దారులకు రూ.2,717 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పెనుకొండలో మున్సిపాల్టీలో 2,814 పెన్షన్ దారులకు కోటీ 21 లక్షల 83వేలు అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,402 మంది మహిళలకు స్పౌజ్ పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. వృద్ధాప్యపు పెన్షన్ అందుకుంటూ మృతిచెందిన లబ్ధిదారుల భార్యలకు స్పౌజ్ పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గత రెండు మూడు నెలలు వివిధ కారణాలతో పెన్షన్లు తీసుకోని 50 వేల మందికి కూడా సీఎం చంద్రబాబు పెన్షన్లు మంజూరు చేశారన్నా. దీంతో పింఛన్ లబ్ధిదారుల్లో ఆనందం నెలకొందని, వాళ్లందరికీ ముందుగానే సంక్రాంతి పండగొచ్చిందని అన్నారు. తమ నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకునే వ్యక్తి అని అన్నారు.



### త్వరలో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం

సీఎం చంద్రబాబునాయుడు గ్రామాల్లో, పట్టణాల్లో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీటే వస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా పెనుకొండ మున్సిపాల్టీలో రూ.5కోట్లతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలోని కోనాపురం రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు, బీటీఆర్ కాలనీతో సహా పలు ప్రాంతాల్లో త్వరలో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించబోతున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పెనుకొండలో ఐటీఐ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. త్వరలో ఇస్కాన్ టెంపుల్ పనులు ప్రారంభించనున్నామన్నారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రారంభమైందని మంత్రిసవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాణి స్కూల్లో ఘనంగా ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు







కూడేరు **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** కూడేరులోని శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ఆ పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ ఆధ్వర్యంలో ముందస్తు నూతన సంవత్సరం 2025 వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. 2024కి గుడ్ బై... 2025 కి వెల్ కమ్ చెప్పారు. విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా స్టెప్పులు వేశారు. కార్యక్రమంలో ఆ పాఠశాల టీచర్లు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు సోంపాలెం నాగభూషణ అధ్వర్యంలో

### కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలు





తనకల్లు **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** డిసెంబర్ 31: టీడీపీ ఒకరోజు ముందే శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ జన్మదిన వేడుకలు తనకల్లు మండలం బాలసముద్రం గ్రామం చంద్రబాబు నాయుడు కాలనీలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలు ఒకరోజు ముందే పింఛన్ల దారుల సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న వృద్ధులు మహిళలు వితంతువులు వికలాంగులు టిడిపి, జనసేన నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మహాకూటమి ఏర్పాటు చేసిన తర్వాత ఈ ఐదు నెలలు కూడా ఒకరోజు ముందే పింఛన్లు అందించిన ఘనత మహాకూటమి ప్రభుత్వాన్నికి దక్కుతుంది అదేవిధంగా మా ప్రియతమ నాయకుడు కదిరి నియోజక శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన కార్యక్రమాన్ని కూడా ఒకరోజు ముందే చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ సర్పంచ్ బుగిడా చంద్ర క్లస్టర్ ఇంచార్జి మల్లికార్జున జనసేన మండల కన్వీనర్ కెవి రమణ పెద్ద రెడ్డి తిమ్మరాజు రెడ్డి రాయల్ మస్తాన్ పంచాయతీ సెక్రెటరీ అంజి వీఆర్వో నజీర్ టెక్నికల్ అసిస్టెంట్ లోకేష్ మహిళా పోలీస్ సర్వే సురేష్ గణేష్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ఏం పిల్లడో వెళదాం వస్తావా పాట ప్రోమో ఆవిష్కరణ




మందమర్రి,**(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** పట్టణంలోని పాల చెట్టు పంచముఖి హనుమాన్ దేవాలయంలో మంగళవారం విజిల్ ఫోక్ యూట్యూబ్ ఛానల్, ఏం పిల్లడో వెళదాం వస్తావా పాట ప్రోమో ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ నేతకాని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బండి సదానందం యాదవ్, అంజనీపుత్ర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి పిల్లి రవి, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం హాజరై, ఏం పిల్లడో వెళదాం వస్తావా పాట ప్రోమో ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేసిన కొరియోగ్రాఫర్, డైరెక్టర్ సునర్కార్ రాంబాబు కు అభినందనలు తెలిపారు. ప్రధాన పాత్రలుగా ఉదారి. చంద్రమోహన్ గౌడ్ సిరి రావుల చారి జానపద పాటలో నటించడం జరిగిందని, యూట్యూబ్ లలో జానపద పాటలను ప్రజలు చాలా ఆదరిస్తున్నారని రానున్న రోజులలో సందేశాత్మక లఘు చిత్రాలను తీయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాట రచయిత విత్తనాల శ్రీనివాస్, ప్రొడక్షన్ ఇంచార్జి ముదారపు శేఖర్, శ్రావణ్, అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ సాయి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల ఖాతాలలో 95 కోట్ల 24 లక్షల రూపాయలు జమ

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, (కదిలించే వార్త) డిసెంబర్ 31:- ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 95 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 73 వేల 741 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 23 వేల 982 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 8 వేయి 169 మంది రైతుల ఖాతాలలో 95 కోట్ల 24 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 24 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 147 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని తెలిపారు.

## శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే తాటతీస్తా తనకల్లు ఎస్ఐ గోపినాథ్




తనకల్లు **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి తనకల్లు ఎస్ఐ గోపీనాథ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఆక్ట్ 30 అమలలో ఉంటుంది. రోడ్లపై కేకలు కట్ చేయవద్దు. ఇళ్లలోనే వేడుకలు 31వ తేదీ రాత్రి నుంచి ఉదయం వరకు వాహనాల తనిఖీలు బైకులు సైలెన్సర్ తీసి శబ్దాలు చేసిన కఠిన చర్యలు ఉంటాయి. మద్యం తాగి వాహనాలు నడిపితే 10000 రూపాయలు జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష మైనర్లు వాహనాలు నడిపితే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటాము అని అన్నారు రోడ్లపై జంక్షన్ వద్ద క్రాకర్స్ కాల్చకూడదు వేడుకల పేరుతో ప్రభుత్వ ఆస్తులకు భంగం కలిగిస్తే సూర్యులు తీసుకుంటాము వేడుకల పేరుతో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే జైలు శిక్ష పిల్లల పట్ల తప్పనిసరిగా పెద్దలు నిగ ఉంచాలని తనకల్లుఎస్ఐ గోపీనాథ్ అన్నారు.

## పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో పాల్గొన్న

### ఎం. పి.అంబికా లక్ష్మీనారాయణ,

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ




శింగనమల **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** శింగనమల నియోజకవర్గం,బుక్కరాయసముద్రం మండలం, రెడ్డిపల్లి గ్రామంలో "పొలం పిలుస్తోంది" ఎం.పి. అంబికా లక్ష్మీ నారాయణ తో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన పట్ల రైతులు చాలా సంతోషం ఉన్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులు ను నిర్లక్ష్యం చేయడం వల్ల, వ్యవసాయ రంగం దెబ్బతిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు తో రైతులకు సంబంధించిన అగ్రికల్చర్, హార్టికల్చర్, అనిమల్ హస్బెండ్రి, అనుబంధ శాఖలను కలిపి, రైతులకు కావలసిన సమాచారం అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా పంట పండిస్తున్న వ్యవసాయ రైతుల వద్దకే అధికారులు నేరుగా వచ్చి, ఏ కాలం లో ఏ పంటలు సాగు చేయాలో అవసరమైన సూచనలు ఇప్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం తరపున కల్లూరు లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగంలో 2047 విజన్ లో భాగంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం కోసం డ్రోన్ సేవలు కూడా తీస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చెప్పారు. ఈ డ్రోన్ పరిజ్ఞానం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం రైతులు,ప్రజలతో కలిసి కేకులు కట్ చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు



## నేత్ర దానం చేసిన లింగంశెట్టి సందీప్



కూడేరు **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం గ్రామానికి చెందిన లింగం శెట్టి బలిజ సంజీవరాయుడు కుమారుడు సందీప్ సోమవారం రాత్రి విద్యుదాఘాతంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. మంగళవారం సందీప్ మృతదేహానికి శవ పరీక్ష నిర్వహించారు . ఈ సందర్భంగా హైదరాబాదుకు చెందిన ఎల్.వి ప్రసాద్ ఐ ఇనిస్టిస్ట్యూట్ వారు నేత్రదానం చేస్తే మరొకరికి వెలుగు నిచ్చిన వారవుతారని తెలిపారు. దుఃఖంలో ఉన్నప్పటికీ సందీప్ కుటుంబ సభ్యులు తమ అబ్బాయి మరణించినప్పటికీ మరొకరి కి వెలుగు నివ్వడం మేలని భావించి నేత్రదానానికి అంగీకరించారు.

## రెడ్డిపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎంపీ, అంబికా లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల**(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎంపీ, ఎమ్మెల్యే పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఒకరోజు ముందుగానే ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేయడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ ముందంజ చర్యలు ప్రజల జీవితాలలో మరింత భరోసా కల్పిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## అనంతపురంలో 2 వ రోజు కొనసాగిన కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పి ఎం టి పిఈటి పరీక్షలు



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ స్వీయ పర్యవేక్షణలో పారదర్శకంగా పరీక్షలు అనంతపురం నగరంలోని నీలం సంజీవరెడ్డి మైదానంలో 2 వ రోజు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ స్వీయ పర్యవేక్షణలో పారదర్శకంగా పరీక్షలు కొనసాగాయి. సిసికెమేరాల పర్యవేక్షణలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా ఈ పరీక్షలు జరిగాయి. ఈరోజు తెల్లవారుజామునే అభ్యర్థులు స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానం చేరుకున్నారు. అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించారు. ఆతర్వాత. బయోమెట్రిక్ తీసుకున్నారు. తదనంతరం ఎత్తు, చాతీ వంటి ఫిజికల్ మెజర్ మెంట్స్ నిర్వహించారు. అనంతరం ...పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. దేహ దారుఢ్య పరీక్షల దగ్గర ఎక్కడ కూడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆధునిక ఆర్ ఎఫ్ ఐ డి కంప్యూటరైజ్డ్ టెక్నాలజితో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ ప్రక్రియ యావత్తు పారదర్శకంగా జరిగేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించారు. జిల్లా ఎస్పీ గారు అక్కడే ఉంటూ స్వీయ పర్యవేక్షణ చేశారు. ఎవైనా సమస్యల పై అప్పీల్ చేసుకునే వారు రిక్విజేసేన్ రాసి ఇచ్చి జనవరి 17 వ తేదిన అప్పీలుకు రావాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా (ఏ.ఆర్ ), పలువురు డీఎస్పీలు, సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, ఐటి కోర్ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం**(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** అనంతపురం జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో జిల్లాలోని రైతులు, శ్రామికులు, కర్షకులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, పిల్లలు, విద్యార్థులు, తదితర అన్ని వర్గాల ప్రజలు ఆయు:రారోగ్య, సుఖశాంతులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలు ఎంచుకుని అభివృద్ధిపథాన నడావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలు ప్రశాంతంగా జీవించాలని... ప్రజలకు ఏ కష్టం, ఇబ్బంది వచ్చినా మీ వెంటే ఉంటామన్నారు. ప్రజలు కూడా పోలీసుశాఖతో సహకరించాలని కోరారు.

## కంది పంటను పరిశీలించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



అనంతపురం, **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** వజ్రకరూరు మండలం రూపానాయక్ తాండా (వెంకటాంపల్లి పెద్ద తాండా) వద్ద మంగళవారం కంది పంటను రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. రూపానాయక్ తాండా నుంచి ఉరవకొండ వెళుతూ దారిలో కంది పంటను పరిశీలించి, రైతులతో మంత్రి ముచ్చటించారు. ఎన్ని ఎకరాల్లో పంట వేశారు, పంట బాగా వచ్చిందా, ఈసారి పంటలో దిగుబడి ఎంత వస్తుంది, పంటల పరిస్థితి ఎలా ఉంది, తదితర వివరాలను మంత్రి ఆరా తీశారు. గతంలో ఇలా ఎవరు పంటలను పరిశీలించి తమ బాగోగులు అడిగి తెలుసుకోలేదని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జనవరి 1వతేదీన సెలవు అనంతరం తిరిగి విధుల్లో చేరనున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

జాతీయ సంతాప దినాలు ఉన్నందున జనవరి 1న కేకులు

కత్తిరించడం లేదా వేడుకలు నిర్వహించరాదు

: ఇది సాధారణ పని దినం.. కార్యాలయ పని నిమిత్తం

అధికారులు జిల్లా కలెక్టర్ ను ఎప్పటిలాగే కలవవచ్చు..



అనంతపురం, **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** డిసెంబర్ 17వతేదీ నుంచి 31 వతేదీ వరకు 15 రోజులపాటు పితృత్వ సెలవు తీసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సెలవు పూర్తి చేసుకుని తిరిగి జనవరి 1వ తేదీన బుధవారం విధుల్లో చేరనున్నారు. జాతీయ సంతాప దినాలు ఉన్నందున జనవరి 1వ తేదీన సాధారణ పని దినంగా ఉంది. కార్యాలయ పని నిమిత్తం అధికారులు జిల్లా కలెక్టర్ ను ఎప్పటిలాగే కలవవచ్చు. అయితే అధికారులు ఎవరూ ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని కేకులు కత్తిరించడం, అధికారిక వేడుకలు, వినోద కార్యక్రమాలు నిర్వహించకూడదు/పాల్గొనకూడదు. సంతాప దినాలు ముగిసే వరకు మీట్ అండ్ గ్రీట్ కోసం నిర్దిష్ట సమయాన్ని ఇవ్వకూడదు. తదుపరి మీట్ అండ్ గ్రీట్ కోసం సమయం తెలియజేయబడుతుంది. ఈ విషయాన్ని అధికారులు గమనించాలి.

## న్యాయవాది శేషాద్రి మరణానికి కారణమైన పోలీసు అధికారులపై చర్య తీసుకోవాలి.

### -సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్

అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** సివిల్ తగాదాలో న్యాయవాది శేషాద్రిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి అయన గుండె పోటుతో మరణించిన సంఘటన ను సీపీఐ తీవ్రంగా ఖండిస్తోంది.అందుకు కారణమైన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేసి సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.శనివారం రోజున సివిల్ తగాదాలో మాట్లాడాలని పోలీస్ స్టేషన్ కు పిలిపించిన పోలీసులు దురుసుగా ప్రవర్తించడం వల్లనే న్యాయవాది శేషాద్రి హత్యాత్మరణం పొందారని న్యాయవాది వెంట వెళ్లిన జూనియర్ న్యాయవాదులను పోలీస్ స్టేషన్ లోకి అనుమతించకుండా అత్యంత క్రూరంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. "ఇంచుట సివిల్ తగాదాలు పరిష్కరించబడవు" అనే వాక్యాలు పోలీస్ స్టేషన్ లో గోడ రాతలుగా మిగిలి పోయాయాని, కొద్దిమంది పోలీస్ అధికారులు వ్యవహార శైలి ప్రజలకు, పోలీస్ స్టేషన్లకు న్యాయం కోసం వెళ్లే బాధితులకు తీవ్ర భయాందోళనలు కలిగించే విధంగా ఉందన్నారు. సివిల్ కేసుల్లో స్టేషన్ కు పిలిపించి చట్ట విరుద్ధమైన పంచాయితీలు నిర్వహించడం, వినకపోతే బాధితులపైనే అక్రమ కేసులు బనాయించడం పరిపాటిగా మారిందన్నారు. ఇటువంటి వ్యవహారాలు కొనసాగిస్తున్న రాజకీయాలు అండతో స్టేషన్ కు వచ్చిన పోలీస్ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాలు కూడా బేఖాతరు చేసే పరిస్థితి కొనసాగడం శోచనీయం. న్యాయవాది మృతికి బాధ్యత వహిస్తూ ప్రభుత్వం వెంటనే వారి కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రెషియా చెల్లించాలని, భవిష్యత్ లో సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నత అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి కార్యదర్శులు వర్గ సభ్యులు రాజారెడ్డి శ్రీరాములు కేశవరెడ్డి నగర సహాయ కార్యదర్శి రమణయ్య ఆల్లిపిర ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయుడు కుళాయి స్వామి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆనంద్ కుమార్ సంతోష్ కుమార్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పార్వతి ప్రసాద్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ కలియుగంలో వెలసిన వైకుంఠం



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** ఈ కలియుగంలో వెలసిన వైకుంఠం సకల దేవాను దేవతలు దర్శించు మోక్షద్వారం ఉ.5:30 నుండి భక్తులకు (గడప) దర్శనం ఈ దేవస్థానానికే భక్తులకు ఉత్తర ద్వారం ప్రవేశం ఉండడం ప్రత్యేకత 3.12.24 కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ధనుర్మాసం ఎంతో విశేషంగా పూజలో బ్రహ్మ ముహూర్తంలో సుప్రభాత సేవలు తో పాటు భక్తులు ప్రజలు కళ్యాణాలు హోమాలు వ్రతాలు దేవస్థానం నందు జరిపించుకోవటానికి వీలు కలిగించామని అందరూ గమనించి స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుచూ మహా వైభవంగా 10.1. 25 శుక్రవార ముక్కోటి వైకుంఠ ఏకాదశి జరుగుచున్నదని భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైకుంఠంలో శ్రీమహావిష్ణువు మహాలక్ష్మి వార్లు ఈ కలియుగంలో వైకుంఠనాథలై శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వార్లు దర్శన భాగ్యం మనందరి అదృష్టం ఎన్నో జన్మల చేసిన పుణ్యం గా భావించి ఎక్కడ చూడని దేవాను దేవతలు దర్శించు రాత్రి 12 గం.నుండి ఉ 5 గం.ల వరకు సం"5 గం మాత్రమే తెరచు మోక్షద్వారం స్వామి అమ్మవారి దర్శించు మోక్ష ద్వారం భక్తులకు స్వామి అమ్మవారి దర్శనం అనంతరం ఉ.5.30.ని. నుండి ఈ (గడప )దర్శనం మహాభాగ్యం మరొక ప్రత్యేకత ఈ దేవస్థానానికి ఉత్తర ద్వారం ఉండడం భక్తులకు ప్రజలకు వైకుంఠ ఉత్తర ద్వారం ప్రవేశం దర్శనం ఉంటుందని ఇప్పటివరకు దేవస్థానం అభివృద్ధి లో భాగస్వాములు అయినవారు అన్నప్రసాద వితరణలో అన్నదాన సేవకు విరాళాలు అందించిన అందరికీ ధన్యవాదాలు ఆలయ ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులు తెలియజేశారు






## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### -రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.



అనంతపురం**(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2024వ సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపివేసి 2025 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని తమ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన సంవత్సరంలోనూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం రోజు మంత్రి పయ్యావుల కేశవ్ కి శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులకు చిన్న విజ్ఞప్తి. పండ్లు, పూలహారాలు బొకేలు, శాలువాలు తీసుకొని రాకూడదని మనవి. వాటికి బదులుగా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ లను తీసుకురావడం వలన అవి పేద విద్యార్థులకు ఉపయోగపడతాయి.

## బిజెపి మండల అధ్యక్షుడిగా ఎంపిక



పరిగి **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** మండల కేంద్రం పరిగి లో ప్రముఖ బిజెపి నాయకుడు పరిగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గం బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో పరిగి మండల అధ్యక్షుడిని మండల బూత్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మూర్తిని వేణుగోపాలరావు మరియు బూత్ కమిటీ సభ్యులతోపాటు బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మేదర శ్రీనివాసులు, బిజెపి నాయకులు శ్రీనివాసులు , నాగేంద్ర, ఎంపిటిసి చంద్ర శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు బైపారెడ్డి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## బాణా నాగేశ్వర్ రెడ్డి సేవా ఫౌండేషన్ తరపన, నూతన సంవత్సర శుభాకాంక్షలు



తాడిపత్రి **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** నాయకులకు,కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,అభిమానులకు, బాణా అన్నతోపాటు సేవలందించిన సేవకులకు, అన్న తోటి కుటుంబ సభ్యులకు ముందుగా 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు. రేపు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేయు వారికి చిన్న మనవి ఏమనగా బొకేలు, పూల దండలు, శాలువాలు, పండ్లు, కేకులు, ఇతరత్రా వస్తువులు ఏవీ లేకుండా నిరాడంబరంగా, సాధారణంగా కలవాలని తెలియజేసారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటిని చూసి వైసీపీ నాయకులకు భయం పట్టుకుంది

మేయర్ వసీం, అనంత అవినీతి బయటకు తీస్తున్నారని వణికిపోతున్నారు

అందుకే ఇలా మీడియా ముందుకొచ్చి మేయర్ చేత మాట్లాడిస్తున్నారు

మీ హయాంలో జరిగిన అవినీతిని మొత్తం ఎమ్మెల్యే బయటకు తీస్తారు

మేయర్ వసీంకు టీడీపీ మైనార్టీ నాయకుల కౌంటర్

7నెలల్లోనే అనంతపురంకి 70కోట్లు తీసుకొచ్చారన్న నాయకులు



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** గత ఐదేళ్లలో జరిగిన అవినీతిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బయటకు తీస్తున్నారన్న భయం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి, మేయర్ వసీంకి పట్టుకుందని తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు అన్నారు. రెండు



రోజుల క్రితం మేయర్ వసీం చేసిన వ్యాఖ్యల పై వారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో కార్పొరేటర్ బాబా, మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైఫుద్దీన్, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇస్మాయిల్, టిడిపి నాయకులు సికిందర్ మీడియాతో మాట్లాడారు. ముందుగా కార్పొరేటర్ బాబా మాట్లాడుతూ.. వైసీపీ నాయకులు నిజంగా మీ హయాంలో అభివృద్ధి జరిగిందని భావిస్తే.. గత కౌన్సిల్ సమావేశంలో మీరే మా డివిజన్లలో అభివృద్ధి జరగలేదని నెత్తి నోరు బాదుకున్న విషయం మర్చిపోయారా అని నిలదీశారు. పైగా ఎమ్మెల్యే దగ్గుపాటి పై నమ్మకంతో ఆయనకే వినతి పత్రాలు ఇస్తున్న విషయం గురించి కూడా మాట్లాడాలన్నారు. ఆయన అధికారంలోకి వచ్చిన 7నెలల్లోనే ఎన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయో ప్రజలు గమనిస్తున్నారాన్నారు. ఆయన చేస్తున్న అభివృద్ధి చూసి మీకు భయం పట్టుకుందని.. అందుకే మీకు భయం పట్టుకుందన్నారు. మీరు అన్నింట్లో విఫలమయ్యారు కాబట్టే.. ప్రజలు కూడా టీడీపీ నాయకుల దృష్టికి సమస్యలు తెస్తున్నారన్నారు. ఎమ్మెల్యే అభివృద్ధి పనులు చేస్తుంటే.. కాంట్రాక్టర్లకు ఆ పనులు చేయవద్దని మేయర్ అడ్డుపడుతున్నారని ఇది సరైంది కాదన్నారు. మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్ మీ ఐదేళ్ల పాలనలో గుంతల రోడ్లు, కుక్క కాట్ల తప్ప ఏముందన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక.. ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. మీరే అభివృద్ధి చేసి ఉంటే.. 11సీట్లకు ఎందుకు పరిమితం చేస్తారన్నారు. ఇప్పటి వరకు దగ్గుపాటి ఏం చేశారన్న ప్రశ్నిస్తున్న నాయకులకు ఆయన చేస్తున్న పనులు కనిపించడం లేదా అని నిలదీశారు. 6నెలల్లో సీసీ రోడ్లకు 2.90కోట్లు, బీటీ 6కోట్లు, 80ఫీట్ రాంనగర్ కు 61లక్షలు, జేఎన్టీయూలో పెండింగ్ లో ఉన్న వేతనాలు 19కోట్లు, సీఎంఆర్ఎఫ్ కింద 34మందికి 50లక్షలు, హిందూ స్మశాన వాటికకు 49.50లక్షలు, శ్రీనగర్ పార్క్ కాంపౌండ్ వాల్ కు 65లక్షలు ఇలా చెబుతూ పోతే చాలా ఉన్నాయన్నారు. మీరు ఇప్పటికైనా మాటలు కట్టిపెట్టకపోతే.. మీరు చేసిన అక్రమాలన్నీ బయట పెట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. మరోవైపు మైనార్టీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్ మాట్లాడుతూ మేయర్ కి సరిగా మాటలు రావడం లేదని.. ఏదో అనంత వెంకట్రామిరెడ్డి చెప్పిన మాటాలు మాట్లడటం తప్ప ఏమీ లేదన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఏం చేశారో ప్రజలందరికీ తెలుసునన్నారు. రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా అనంతపురం అభివృద్ధికి 7నెలల్లోనే 70కోట్లు ఖర్చు పెట్టారన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఎంత అభివృద్ధి చేస్తారోనన్న భయం వైసీపీ నాయకుల్లో పట్టుకుందన్నారు. ముఖ్యంగా వైసీపీ హయాంలో జరిగిన అవినీతి ఆయన బయటకు తీస్తారన్న కారణంతో మాజీ ఎమ్మెల్యే అనంత.. మేయర్ తో ఇలా మాట్లాడిస్తున్నారని ముక్తియార్ అన్నారు. మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైఫుద్దీన్ మాట్లాడుతూ మీరు అధికారంలో ఉండగా ఒక్క రోడ్డైనా వేశారా అని నిలదీశారు. మీరు అవినీతి జరగలేదని పదే పదే వాదిస్తున్నారని.. అయితే డంపింగ్ యార్డులో జరిగిన 24కోట్ల అవినీతి మాటేంటన్నారు. చివరకు కుక్కలకు వ్యాక్సిన్ పేరుతో కూడా అవినీతి చేశారన్నారు. మేయర్ కు ఏమాత్రం నైతికత ఉన్నా.. ఆయన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి కచ్చితంగా మీ భాగోతాలన్నీ బయటపెడుతున్నారని స్పష్టం చేశారు.

# 7నెలల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి చేసిన అభివృద్ధి చూపిస్తాం రండి

మేయర్ వసీంకు కార్పొరేషన్ డైరెక్టర్ల సవాల్

ఎమ్మెల్యే దగ్గుపాటి వెంట నడిస్తే.. మీకు కూడా వాస్తవం తెలుస్తుంది

మీరు అభివృద్ధి చేసి ఉంటే.. 11సీట్లకు ఎందుకు పరిమితం చేస్తారు

మరోసారి అవాకులు చవాకులు పేలితే ఊరుకునేది లేదు



అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 7 నెలల కాలంలో ఏం అభివృద్ధి చేశారన్నది చర్చకు సిద్ధమా అని మేయర్ వసీంతో పాటు వైసీపీ కార్పొరేటర్లకు పలువురు కార్పొరేషన్ డైరెక్టర్లు సవాల్ విసిరారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పద్మశాలి ఫెడరేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా పద్మశాలి ఫెడరేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ ఇన్ని రోజులు కళ్లు ఉండి చూడలేని వ్యక్తి జగన్ మాత్రమే అనుకున్నామని.. కానీ ఇప్పుడు మేయర్ వసీం కూడా అలాగే తయారయ్యారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి 7నెలల్లో 7రూపాయలు కూడా తేలేదంటున్నారని.. ఇప్పటి వరకు ఎన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారో చూడాలన్నారు. ఈ రోజు ఏ డ్రైనేజీ చూసినా పూడిక తీత పనులు జరుగుతున్నాయని.. ఏ డివిజన్ లో కూడా చూసినా దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంట నడిస్తే.. మీకు వాస్తవాలు తెలుస్తాయన్నారు. మీరు అభివృద్ధి చేయలేదు కాబట్టే.. మిమ్మల్ని 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారన్నారు. అయినా ఇంకా మీకు బుద్ధి రాలేదన్నారు. మీరు చేసిన అవినీతి మీద ఇప్పటికే కలెక్టర్ కు ఫిర్యాదు చేశామన్నారు. మాట్లాడితే పింఛన్లు మాత్రమే ఇస్తున్నాం అంటున్నారంటే.. అసలు పింఛన్ విలువ మీకు తెలుసా అని నిలదీశారు. వాల్మీకి ఫెడరేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి మాట్లాడుతూ ఏడు నెలల్లో 7రూపాయలు కూడా నగరాభివృద్ధి కోసం తీసుకురాలేదని ఎమ్మెల్యే వసీం వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. అసలు ఆయన ఏం చేస్తున్నారన్నది మాతో వస్తే చూపిస్తామన్నారు. రాంనగర్ లోని 26 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని.. రుద్రం పేటలో జరుగుతున్న పనులు ఇవన్నీ మీకు కనిపించడం లేదా అని నిలదీశారు. అసలు మేయర్ వసీం తన సొంత డివిజన్లో ఏం అభివృద్ధి చేశావో ఒకసారి చూసుకోవాలన్నారు. మీ పాలనంతా వంకర టింకర రోడ్లు, అవినీతి తప్ప ఏముందన్నారు. అసలు మీరు వెయ్యి కోట్లతో చేసిన అభివృద్ధి ఎక్కడుందో ఒక్కసారి చూపించాలన్నారు. 50 డివిజన్లలో ఎక్కడైనా ఒక్క పని చేశారా అని ప్రశ్నించారు. మరోసారి అవాకులు చవాకులు పేలితే.. ఇబ్బంది పడతావ్ అని మేయర్ వసీంకు వార్నింగ్ ఇచ్చారు. రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్నలు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి వచ్చినప్పటి నుంచి నగరంలో ప్రజలు స్పష్టమైన అభివృద్ధి చూస్తున్నారన్నారు. మీ పాలన



నచ్చలేదు కాబట్టే కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధికి సహకరించకపోయినా ఫర్వాలేదు కానీ.. ఇలా అడ్డు పడితే సహించేది లేదని మండిపడ్డారు. మీరు ఎన్ని చెప్పినా ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

-రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.



అనంతపురం,**(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2024వ సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపివేసి 2025 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని తమ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన సంవత్సరంలోనూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం రోజు మంత్రి పయ్యావుల కేశవ్ కి శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులకు చిన్న విజ్ఞప్తి. పండ్లు, పూలహారాలు బొకేలు, శాలువాలు తీసుకొని రాకూడదని మనవి. వాటికి బదులుగా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ లను తీసుకురావడం వలన అవి పేద విద్యార్థులకు ఉపయోగపడతాయి.

## న్యాయవాది శేషాద్రి మరణానికి కారణమైన పోలీసు అధికారులపై చర్య తీసుకోవాలి.

-సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్




అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 31 :** సివిల్ తగాదాలో న్యాయవాది శేషాద్రిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి అయన గుండె పోటుతో మరణించిన సంఘటన ను సీపీఐ తీవ్రంగా ఖండిస్తోంది. అందుకు కారణమైన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేసి సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శనివారం రోజున సివిల్ తగాదాలో మాట్లాడాలని పోలీస్ స్టేషన్ కు పిలిపించిన పోలీసులు దురుసుగా ప్రవర్తించడం వల్లనే న్యాయవాది శేషాద్రి హఠాత్మరణం పొందారని న్యాయవాది వెంట వెళ్లిన జూనియర్ న్యాయవాదులను పోలీస్ స్టేషన్ లోకి అనుమతించకుండా అత్యంత క్రూరంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. “ఇచ్చట సివిల్ తగాదాలు పరిష్కరించబడవు” అనే వాక్యాలు పోలీస్ స్టేషన్ లో గోడ రాతలుగా మిగిలి పోయాయాని, కొద్దిమంది పోలీస్ అధికారులు వ్యవహార శైలి ప్రజలకు, పోలీస్ స్టేషన్లకు న్యాయం కోసం వెళ్లే బాధితులకు తీవ్ర భయాందోళనలు కలిగించే విధంగా ఉందన్నారు. సివిల్ కేసుల్లో స్టేషన్ కు పిలిపించి చట్ట విరుద్ధమైన పంచాయితీలు నిర్వహించడం, వినకపోతే బాధితులపైనే అక్రమ కేసులు బనాయించడం పరిపాటిగా మారిందన్నారు. ఇటువంటి వ్యవహారాలు కొనసాగిస్తున్న రాజకీయాలు అండతో స్టేషన్ కు వచ్చిన పోలీస్ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాలు కూడా బేఖాతరు చేసే పరిస్థితి కొనసాగడం శోచనీయం. న్యాయవాది మృతికి బాధ్యత వహిస్తూ ప్రభుత్వం వెంటనే వారి కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, భవిష్యత్ లో సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నత అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి కార్యదర్శులు వర్గ సభ్యులు రాజారెడ్డి శ్రీరాములు కేశవరెడ్డి నగర సహాయ కార్యదర్శి రమణయ్య ఆల్లిపిర ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయుడు కుళాయి స్వామి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆనంద్ కుమార్ సంతోష్ కుమార్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పార్వతి ప్రసాద్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకతకు పాతర




కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) వ్యవహారశైలిపై, దేశ వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియపై అనేక అనుమానాలు తలెత్తుతున్న వేళ... అవి మరింత పెరిగే ప్రమాదం తాజాగా తలెత్తింది. ఎన్నికల నిర్వహణ నిబంధనల్ని మారుస్తున్నట్టు కేంద్ర సర్కార్ శుక్రవారం ప్రకటించింది. నిబంధనల్లో సరికొత్త సవరణ వల్ల ఇకపై ఎన్నికలకు సంబంధించిన అన్ని పత్రాలనూ పరిశీలించే అవకాశం ప్రజలకు ఉండదు. సీసీ టీవీ, వెబ్‌కాస్టింగ్ ఫుటేజ్, అభ్యర్థుల వీడియో రికార్డింగుల లాంటి ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు ఇకపై అందుబాటులో ఉండవు. అదేమంటే, అలాంటివన్నిటినీ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచితే వాటిని దుర్వినియోగం చేస్తారనీ, అసలు ఓటరు భద్రతకే ప్రమాదకరమనీ పాలక వర్గాల వాదన. సోషల్ మీడియా యుగంలో, పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్ల దృశ్యాలు విస్తృతంగా అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో అది వట్టి డొల్ల వాదనే. ఎన్నికల నిబంధనల్లో మార్పుపై దేశ వ్యాప్తంగా అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నది అందుకే!“ఎన్నికకు సంబంధించిన మిగిలిన అన్ని పత్రాలనూ ప్రజాక్షేత్రంలో పరిశీలించేందుకు వీలుండాలి” అని 1961 నాటి ఎన్నికల నిర్వహణ నిబంధనల్లోని రూల్ 93(2)(ఎ) చెబుతోంది. దానికే ఇప్పుడు సవరణ చేశారు. ఈసీ సిఫార్సు మేరకు, కేంద్ర న్యాయశాఖ ఈ మార్పును నోటిఫై చేసింది. దాంతో, ఇప్పుడిక నిబంధనల్లో ప్రత్యేకంగా పేర్కొన్న పత్రాలను మాత్రమే జనం పరిశీలించవచ్చన్న మాట. అంతేకాదు... ఎన్నికల పత్రాలన్నిటినీ కోరినవారికి ఇవ్వాలంటూ ఈసీని ఇక కోర్టులు ఆదేశించడానికి వీలుండదు. చిత్రమేమంటే, ఇటీవలి హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓ పోలింగ్ కేంద్రంలో పోలైన ఓట్లకు సంబంధించిన పత్రాల కాపీలు, సెక్యూరిటీ కెమెరాలోని ఫుటేజ్, వీడియోలను ఓ పిటిషనర్‌కు అందించాల్సిందిగా పంజాబ్ %-% హర్యానా హైకోర్ట్ సరిగ్గా ఈ నెల 9వ తేదీనే ఆదేశా లిచ్చింది. అక్టోబర్ నాటి ఎన్నికల్లో అభ్యర్థి కాదు గనక సదరు పిటిషనర్ ఆ పత్రాలు కోరరాదని ఈసీ వాదించింది. హైకోర్ట్ మాత్రం అభ్యర్థికైతే ఉచితంగా, ఇతరులకైతే రుసుముపై పత్రాలివ్వాలన్న పిటిషనర్ వాదనతో ఏకీభవించింది. కోర్టు ఆదేశాన్ని తప్పక పాటించాల్సిన పరిస్థితి. కానీ, తద్భిన్నంగా ఎన్నికల సంఘం నిబంధనల్ని సవరించడం సహజంగానే చర్చనీయాంశమవుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎలక్టోరల్ బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తున్నప్పుడే, సామాన్య ఓటర్లకున్న తిరుగులేని సమాచార హక్కును సుప్రీమ్ కోర్ట్ నొక్కి వక్కాణించింది. రాజకీయ పార్టీలకు విరాళాలిచ్చే వ్యక్తుల, సంస్థల వివరాలు తెలుసుకొనే హక్కు ప్రజలకుందని తేల్చి చెప్పింది. వివాదాస్పద బాండ్ల పథకాన్ని సమర్థించిన సర్కారుకు అది ఎదురుదెబ్బ. నిజానికి, ఎన్నికల ప్రక్రియ పారదర్శకత, నిజాయతీలో రాజీకి తావు లేదని దేశ సర్వోన్నత న్యాయస్థానం అప్పుడే స్పష్టం చేసినట్టయింది. అయినా సరే, ప్రభుత్వం చెవికెక్కించుకోకుండా ఇప్పుడు ఈసీ సిఫార్సు పేరు చెబుతూ, నిబంధనల సవరణకు దిగడం ప్రజాస్వామ్యవాదులకు దిగ్భ్రాంతి కలిగించే విషయం. ఓటర్లే స్వయంగా తమ ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియా సాక్షిగా పంచుకుంటున్న రోజుల్లో సీసీ టీవీ దృశ్యాల పట్ల ఈసీ ఇంత హంగామా ఎందుకు చేస్తోందో అంతుపట్టదు. సీసీ టీవీ ఫుటేజ్ అందుబాటులో ఉంటే కృత్రిమ మేధతో దుర్వినియోగం చేసే ముప్పుందన్న ఈసీ వాదన కొంత నిజమైనా, డిజిటల్ యుగంలో అన్ని వీడియోలపై నిషేధం పెడతామా? సవాలుకు అది పరిష్కారం కాదు కదా!ఎన్నికల సంఘం సారథ్యంలో నిఖర్సుగా సాగాల్సిన ఎన్నికల ప్రక్రియ తాలూకు నైతిక నిష్ఠ శరవేగంగా హరించుకుపోతోందంటూ ప్రతిపక్షాలు అసలే గొంతు చించుకుంటున్న సమయంలో నిబంధనల్లో ఈ కొత్త సవరణలు చేయ డాన్ని ఏ రకంగా అర్థం చేసుకోవాలి? ఎన్నికల రికార్డులనూ, డేటాను ప్రజాక్షేత్రానికి దూరంగా ఉంచాలన్న జ్ఞానోదయం హఠాత్తుగా పాలకులకూ, ఈసీకీ ఎందుకు కలిగినట్టు? జనం దృష్టి నుంచి ఏం దాచాలని చూస్తున్నారు? ప్రతిపక్షాలనే కాదు... పౌరులనూ వేధిస్తున్న ప్రశ్నలివి. పైగా విస్తృత స్థాయి చర్చ జరగకుండానే చేపట్టిన ఈ తొందరపాటు చర్య ఎన్నికల ప్రక్రియపై మరిన్ని అనుమానాలు పెంచేలా పరిణమిస్తుంది. ప్రజాస్వామ్య దేశంలో అది మరింత విషాదం. వాస్తవానికి భిన్న భౌగోళిక పరిస్థితులు, భాషలు, సంస్కృతులు, సమస్యలున్న సువిశాల దేశంలో అతి పెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియగా ఇన్నేళ్ళుగా విజయవంతంగా ఎన్నికలను నిర్వహిస్తూ రావడం గొప్పే. అందుకు మన రాజ్యాంగం ఏర్పరచిన సుస్థిర వ్యవస్థనూ, గత దశాబ్దాల్లో ఈసీ పాత్రనూ తప్పక ప్రశంసించాల్సిందే. కానీ ఏ ఎన్నికల ప్రక్రియకైనా పారదర్శకత ప్రాణాధారం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికీ అదే కీలకం. తీరా ఆ పారదర్శకతే ఇప్పుడు రానురానూ తగ్గుతూ పోతుంటే ఏమనాలి? ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్యంగా గొప్పలు చెప్పుకొనే మనం ఎటువైపు ప్రయాణిస్తున్నట్టు? అందులోనూ ఆంధ్రప్రదేశ్, హర్యానా సహా అనేక చోట్ల ఎన్నికల్లో ఈవీఎంలపై, వీవీప్యాట్లపై నీలినీడలు కమ్ముకున్న ప్రస్తుత పరిస్థితుల్లో... ఈ తరహా కొత్త నిబంధనతో పాలకులు ఏ రకమైన సూచన ఇవ్వదలిచినట్టు? ఎన్నికల ప్రక్రియ పట్ల విశ్వాసం పాదుకొనాలంటే, ఈ సరికొత్త నిబంధనల మార్పును పునఃపరిశీలించాలి. స్వతంత్రంగా సాగాల్సిన ఈసీ పాలకుల చేతిలో మరబొమ్మగా మారిపోతున్నట్టు విమర్శలు పెల్లుబుకుతున్న సందర్భంలో అది అత్యవసరం.

# దేశం పాడిన గాయకుడు



కిశోర్ కుమార్ మీద సంజయ్ గాంధీ కినుక వహించాడు. ‘ఇరవై సూత్రాల పథకం’ ప్రచారం కోసం దూరదర్శన్ లో మొదలెట్టిన ‘గీతోం భరీ షామ్’లో పాడమని కిశోర్‌ని సంజయ్ గాంధీ ఆదేశించాడు. డబ్బులు లేకుండా కిశోర్ పాడడు. ఆదేశిస్తే అసలు పాడడు. దాంతో కిశోర్ గొంతుకు రేడియోలో తాళం పడింది. సినిమాల్లో పాడిస్తే ఏం గొడవోనని నిర్మాతలు వెనక్కి తగ్గారు. ‘ఆరాధన’ సూపర్ హిట్ తర్వాత కిశోర్‌కు వచ్చిన తిప్పలు ఇవి. అప్పుడు కొంతమంది రఫీ దగ్గరకు వచ్చి ‘కిశోర్‌కు శాస్తి జరిగింది. ఈ కాలాన్ని ఉపయోగించుకోండి’ అన్నారు. రఫీ ఏం మాట్లాడలేదు. ఢిల్లీ వెళ్లి సంజయ్‌ను కలిశాడు. ‘మీరు కిశోర్ మీద బ్యాన్ ఎత్తేయండి. అందుకు బదులుగా ఒకటి కాదు పది ప్రోగ్రామ్‌లు చేసిస్తాను’ అన్నాడు. ఆ వెంటనే నౌషాద్‌ను వెంటబెట్టుకుని దూరదర్శన్‌లో ప్రోగ్రామ్ ఇచ్చాడు. కిశోర్ బ్యాన్ పోయింది.పత్రికలు కూడా కిలాడీవి. రాజేష్ ఖన్నా స్టార్‌డమ్‌తో కిశోర్ గొంతు గిరాకీలోకి రాగానే ‘రఫీ పని అయిపోయింది’ అని రాయడం మొదలెట్టారు. రికార్డింగులు లేక రఫీ గోళ్లు గిల్లుకుంటున్నాడని రాశారు. కిశోర్ తైనాతీలు ఇవన్నీ తెచ్చి కిశోర్‌కి చూపించారు. కిశోర్ సంతోషించాడా? ప్రెస్‌మీట్ పెట్టి ‘ఇలాంటి వెధవ రాతలు మానండి. ఆయనంటే నాకు చాలా గౌరవం. మీరు ఎవర్ని గెలిపించి ఎవర్ని ఓడిస్తారు?’ అన్నాడు. ఈ ఇద్దరిని కొంతమంది ఫలానా మతం అనుకుంటారు. ఈ ఇద్దరు మాత్రం ఈ దేశవాసులు. రామ్, రహీమ్‌ల సన్మతి ఎరిగినవారు.రంజాను మాసంలో రికార్డింగుకు వచ్చి ‘హుక్కే మే ధువా’ (హుక్కా పొగ) అనే పదం చూసి పాడనన్నాడు రఫీ ఉపవాసానికి భంగమని. మతం అంటే అంత నిష్ఠ. సాటి మతం పట్ల? అంతే నిష్ఠ. ‘మన్ తర్‌పత్ హరి దర్శన్ కో ఆజ్’.... ‘బైజూ బావరా’లో రఫీ పాడితే కన్నీరు ఆగదు వినేవారికి. ఆ కాలంలో అనేక ఆలయాల్లో ఇది ప్రభాతగీతం. దీనిని పాడింది, రాసింది, స్వరం కట్టింది... రఫీ, షకీల్ బదాయునీ, నౌషాద్. ‘నా గొంతు రొటీన్ అవుతోంది. నాకు భజనలు పాడాలని ఉంది’ అని రఫీ వస్తే ఖయ్యాం ఆ కోరిక మన్నించి భజనలు పాడించి అపురూపమైన రికార్డు విడుదల చేశాడు. ‘రఫీ గొంతులో దేవుడు ఉన్నాడు’ అని అందరూ అనేవారే. ఆ దేవుడు అల్లాయా, ఈశ్వరుడా వెతకడం అల్పుల పని. 1950%-%70ల మధ్య మన దేశ సినీ సంగీతం దాదాపు అన్ని భాషల్లో స్వర్ణయుగం చూసింది. సినిమా %-% దేశవాసులను కలిపే కొత్త మతం అయ్యింది. కళాకారులు వినోద ఉల్లాసాలకే కాదు సామ రస్య, సౌభ్రాతృత్వాలకు ప్రవక్తలుగా మారారు. దేశ విభజన చేదు నుంచి జనాన్ని బయట పడేయడానికి గుర్తెరిగి బాధ్యతగా నడుచుకున్నవారే అందరూ! ‘తూ హిందు బనేగా నా ముసల్మాన్ బనేగా ఇన్‌సాన్ కీ ఔలాద్ హై ఔలాద్ బనేగా’... (నువ్వు హిందువువి కావద్దు, ముసల్మానువి కావద్దు, మనిషిగా పుట్టినందున మనిషిగా మిగులు) అని సాహిర్ రాయగా రఫీ పాడి చిరస్మరణీయం చేశాడు. మదన్ మోహన్ ట్యూన్ చేసిన ‘కర్‌చలే హమ్ ఫిదా’... రఫీ పాడితే నేటికీ సరిహద్దు సైనికులకు తేజోగీతమే. గాంధీజీని బలిగొన్నారన్న వార్త తెలియగానే సంగీత దర్శకులు హన్స్‌లాల్%-%భగత్‌రామ్, గీతకర్త రాజేంద్ర కిషన్ కలిసి ఆయనకు నివాళిగా ‘సునో సునో అయ్ దునియావాలో బాపు కీ ఏ అమర్ కహానీ’ రూపొందిస్తే ఇంకెవరు పాడతారు రఫీ తప్ప! బాపు పాదాల ఎదుట పారిజాతాల కుప్ప గదా ఈ పాట.సరళత్వము, తీయదనము, స్వచ్ఛత... వీటిని ప్రదర్శించడం ద్వారా ముప్పై ఏళ్ల పాటు పాడి కోట్ల మంది అభిమానులను పొందిన అమృత గాయకుడు రఫీ. ‘సుహానీ రాత్ ఢల్ చుకీ, ‘చౌద్‌వీ కా చాంద్ హో’, ‘బహారో ఫూల్ బర్సావో’, ‘ఓ దునియా కే రఖ్‌వాలే’, ‘ఖోయా ఖోయా చాంద్’, ‘దీవానా హువా బాదల్’, ‘క్యా హువా తేరా వాదా’... ఈ పాటలకు అంతూ పొంతూ ఉందా? కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు... ఏ ప్రాంతమో ఏ భాషో... అందరూ రఫీ అభిమానులు. రోజువారీ పనిలో, కాయకష్టంలో, సేద తీరే వేళ, వేడుకల్లో రఫీ.. రఫీ... రఫీ! కూతురిని అత్తారింటికి సాగనంపేటప్పుడు ప్రతి తండ్రి తలుచుకుని ఉద్వేగాశ్రువులు రాల్చే పాట ‘బాబుల్ కి దువాయే లేతీ జా’... షంషాద్ బేగం, గీతాదత్, లతా, ఆశా... అందరూ రఫీకి జోడీలే. దిలీప్ కుమార్, దేవ్ ఆనంద్, షమ్మీ కపూర్, అమితాబ్... అందరూ అభినయకర్తలే. రఫీ పాడటంతో సగం నటన. మిగిలిన సగమే వీరు చేయాల్సి వచ్చేది. 55 ఏళ్లకు మరణించాడు రఫీ. రేపటి డిసెంబర్ 24కు శత జయంతి. అయినా ఇన్నాళ్లకూ కాసింత కూడా మరపునకురాని సుర గాయకుడు. పాటనూ, ప్రేమనూ పంచి అందరి చేత ‘రఫీ సాబ్’ అనిపించుకున్నవాడు. ఆయన మృతదేహం ఆస్పత్రిలో ఉంటే ‘భూపిందర్ సింగ్ %-% రఫీ తమ్ముడు’ అని సంతకం పెట్టి ఇంటికి చేర్చిన గాయకుడు భూపిందర్‌ది ఏ మతం? చనిపోయిన అన్న రఫీది ఏ మతం? ఆ రోజు ఆకాశం నుంచి ఆగని వర్షం. ఇసుక వేస్తే రాలని జనం. గాంధీ గారు మరణించినప్పుడు ఇంత జనం వచ్చారట.

## సంపాదకీయం

# 'సంస్కర్త' హృదయంలో సామాన్యుడు

నన్ను ఆర్బీఐ (భారతీయ రిజర్వ్ బ్యాంక్) గవర్నర్‌గా సెప్టెంబర్ 2008లో నియమించారు. ఈ నియామకం సమయంలో నేను న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా ఉన్నాను. ముంబైకు వెళ్లే ముందు, నా మీద నిండు నమ్మకంతో ఈ బృహత్తర బాధ్యత అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపేందుకై ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లాను. ఆయనతో నా సమావేశం క్లుప్తంగా%-% కేవలం 15 నిమిషాల పాటే జరిగింది. దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిగతులు, ప్రభుత్వ ద్రవ్య విధానానికి సంబంధించిన సవాళ్లు, ఇంకా ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా రూపాయి విలువను కాపాడడంలో ఆర్బీఐకి ఎదురయ్యే సమస్య గురించి మేము మాట్లాడుకున్నాం. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎదుటి వ్యక్తి చెప్పేది శ్రద్ధగా వినే వ్యక్తి. ఈ గుణ విశేషం తక్కువ మందిలో ఉంటుంది, నాయకులలో కొద్దిమందిలో మాత్రమే ఉంటుంది. ఆయనకు అప్పటికే తెలిసిన విషయాన్ని చెప్పినా చాలా ఓర్పుగా వింటారు. తెలిసిన విషయమైనా మీ వివరణలో ఏమైనా సున్నిత సూక్ష్మాలూ, కొత్త దృక్కోణాలు ఉన్నాయేమోనని ఆయన శ్రద్ధ చూపుతారు. ఆయనలో నేను అభిమానించే విషయాలలో ఇది ఒకటి. పది నిమిషాల పాటు మాటా మంతీ అయినాక నేను ఇలా అన్నాను: 'సర్, మీరూ ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారు. నాకు ఏమైనా సలహా ఇవ్వగలరా?' ఆయన స్వాభావికంగా ఒక అస్ఫుటమైన చిరునవ్వు (ఈ మందహాసాన్ని మీరు మన్మోహన్ పెదవులపై కంటే ఆయన కళ్లలోనే ఎక్కువగా చూడగలరు)తో విముఖత తెలిపారు. 'సుబ్బారావు, మీకు నేను ఏమి సలహా ఇవ్వగలను? మీరు ఐఏఎస్‌లో ఉన్నారు. మీకు దేశం తెలుసు, ప్రభుత్వం తెలుసు. ఆర్బీఐ వ్యవహారాలు మీకు సుపరిచితమే. ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు, పురోగతికి ఏది అత్యుత్తమమని మీరు భావిస్తారో అదే చేయండి. మీరు మన ఆర్థిక వ్యవస్థకు తప్పక మేలు చేస్తారనడంలో నాకు సందేహం లేదు' అని మన్మోహన్ అన్నారు. రెండు నిమిషాల అనంతరం ప్రధానమంత్రితో నా సంభాషణని ముగించాను. వెళ్ళేందుకు లేచి నిలబడగా ఆయన తన కుర్చీ నుంచి లేచి వచ్చి నాకు వీడ్కోలు చెప్పేందుకు ద్వారం దాకా వచ్చారు. ద్వారం వద్ద నా భుజం చుట్టూ తన చెయ్యి వేసి ఇలా అన్నారు: 'సుబ్బారావు, ఇంతకు ముందు మీరు నా సలహా కోసం అడిగారు. మీకు ఒక సలహా ఇవ్వదలుచుకున్నాను. మీరు ఐఏఎస్ నుంచి ఆర్బీఐకి వెడుతున్నారు. అదొక పెద్ద మార్పు. ఐఏఎస్‌లో వలే కాకుండా ఆర్బీఐలో మీరు ద్రవ్యోల్బణం, వడ్డీ రేటు, ద్రవ్య సరఫరా, ఋణ పెరుగుదల అంకెల అరణ్యంలో చిక్కుకుపోయే ప్రమాదం ఉన్నది. ఆర్బీఐ తీసుకునే నిర్ణయాలు, చేపట్టే చర్యలు ప్రజలకు, వారి జీవనాధారాలకు ఎంత ముఖ్యమోల మీరు మరచిపోవచ్చు. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని మీ నిర్ణయాలు, చర్యల ఫలితంగా నెలకొనే పరిస్థితులను తెలుసుకునేందుకు సదా జాగరూకతతో ఉండండి'. ముంబైకు వెళ్లే ముందు ఢిల్లీలో ముగించవలసిన అనేక పనుల విషయం నా మనస్సునిండా ఉండడంతో ఆ సలహా, నేను ప్రధానమంత్రి కార్యాలయం నుంచి బయటకు వచ్చిన నిమిషంలోగానే నా మనసు నుంచి అదృశ్యమయింది. ఆ తరువాత కొద్ది నెలల్లో ఆర్బీఐ గవర్నర్‌గా నా బాధ్యతల నిర్వహణలో నేను తలమునకలుగా ఉండగా మన్మోహన్ సలహాలో ఇమిడి ఉన్న భావం, దాని ప్రాముఖ్యత నాకు తెలిసివచ్చాయి. ఈ విషయాన్ని చూడండి. ప్రతి త్రైమాసికంలోను ద్రవ్య విధాన సమీక్ష జరుగుతుంది. ఇందుకు సన్నద్ధంగా సంబంధిత వ్యక్తులు, సంస్థలు%-% ఆర్థికవేత్తలు, బ్యాంకులు, బ్యాంకేతర ఫైనాన్స్ కంపెనీలు, మార్కెట్ల ప్రతినిధులు అందరితో సంప్రదింపులు జరుగుతాయి. ఏ ఆర్బీఐ గవర్నర్ కూడా ఎప్పుడూ ఇలా చెప్పలేదు : 'ఓకే, ఇప్పుడు వీధుల్లో ఉన్న 25 మంది సామాన్య పౌరులను తీసుకురండి. ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు తదితర ప్రధానమైన ఇతర అంశాల గురించి వారిని నేను సంప్రదించదలుచుకున్నాను'. చెప్పవచ్చిన దేమిటంటే ఆర్బీఐ తీసుకున్న నిర్ణయాలు, చేపట్టే చర్యలు ప్రజల దైనందిన జీవితాలను ప్రభావితం చేస్తాయి. ద్రవ్యోల్బణమనేది ఒక తిరోగామి పన్ను. అది సంపన్నుల కంటే పేదవారిని ఎక్కువగా నష్టపరుస్తుంది. కనుక పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నదే మన్మోహన్ న్యూఢిల్లీలో నాకు వీడ్కోలు చెపూ్త ఇచ్చిన సలహా. ర్బీఐ పట్ల మన్మోహన్ సింగ్‌కు గొప్ప గౌరవం ఉన్నది. దాని స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడవలసిన అవసరాన్ని ఆయన బాగా అర్థం చేసుకున్నారు. ఆర్బీఐ స్వతంత్రంగా, స్వేచ్ఛగా వ్యవహరించగలిగేందుకు ఆయన చేయగలిగినదంతా చేశారు. గతంలో ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేసిన మన్మోహన్ అది తన విశ్వసనీయతను కొనసాగించుకోవాలని సదా ఆకాంక్షించేవారు. ఆర్థిక మంత్రిగా ద్రవ్య విధానం విషయంలో ఆయన ఎటువంటి జోక్యం చేసుకోలేదు.

# రండి బాబూ...రండి!!

కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న నగరంలోని ఓ షాపింగ్ మాల్



ఒకటి కొంటే మరొకటి ఫ్రీ. రెండు కొంటే మూడోది ఉచితం. పండుగ క్లియరెన్స్ సేల్.. భారీ ఆఫర్లు.. కళ్లు చెదిరే రాయితీలు.... జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ఇవే ప్రకటనలు కనిపిస్తున్నాయి. ఆటోలు, ద్విచక్ర వాహనాల్లో ఇదే ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ఇవి సాధారణ, మధ్య తరగతి వారితో పాటు ఉన్నత వర్గాలనూ ఆకర్షిస్తున్నాయి. ఆఫర్ల గురించి ఆలోచించేలా చేస్తున్నాయి. ఎక్కడ తమకు అనుకూలంగా ఉంటున్నాయో నిర్ణయించుకునే వెసులుబాటును కల్పిస్తున్నాయి. అదే సమయంలో ఆఫర్‌లో లభిస్తున్న వాటి నాణ్యత పైనా దృష్టి పెట్టాలని నిపుణులు చెబుతున్నారు.

**జోరందుకున్న సంక్రాంతి వ్యాపారం**

**మార్కెట్‌లో డిస్కౌంట్ల సందడి**

**కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్న వ్యాపారులు**

**నాణ్యతను చూడాలంటున్న నిపుణులు**

శ్రీకాకుళం/నరసన్నపేట, : జిల్లాలో కొత్త సంవత్సర వేడుకలు, సంక్రాంతి పండగ సందడి ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రం శ్రీకాకుళంతో పాటు ఇతర పట్టణాల్లోనూ బంగారు, వస్త్ర దుకాణాలు, గృహోపకరణాలు, వాహనాల షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్ గత వారం రోజులుగా కొనుగోలుదారులతో కిటికిటలాడుతున్నాయి. వినియోగదారులను అకట్టుకునేందుకు కొందరు వ్యాపారులు బంఫర్ ఆఫర్లు ప్రకటించగా ..మరికొందరు వ్యాపారులు గిఫ్ట్ కూపన్లు... స్క్రాచ్ కార్డులు... ఒకటి కొంటే మరొకటి ఉచితం... కిలోల్లో వస్త్రాలు తదితర ఆఫర్లతో వినియోగదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు లక్కీడిప్‌లు. రూ.వెయ్యి...రూ. పదివేలు... రూ.50 వేల వరకు ఖరీదు చేస్తే.. అదనపు డిస్కౌంట్లు అంటూ ప్రకటనలు ఇస్తున్నారు. . రెండు ప్యాంట్లు రూ.వెయ్యి... ఒక ప్యాంట్‌రూ. 750 అని.. రూ. 2వేల చీర రూ.వెయ్యికే సొంతం చేసుకోవాలని ఊరిస్తున్నారు. వినియోగదారులను విభిన్న రీతుల్లో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. లక్కీడిప్‌ల ద్వారా బైకులు, కార్లను బహుమతులుగా ఇవ్వనున్నారు.

**సంక్రాంతి జోష్...**

క్రిస్మస్ సందర్భంగా దాదాపుగా డిసెంబరు మొదటి వారం నుంచే కొనుగోళ్లు మొదలయ్యాయి. సంక్రాంతికి వస్తు, వస్త్ర విక్రయాలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు భావిస్తున్నారు. కొనుగోలుదారులను ఆకట్టుకునేందుకు ఏం చేయాలా అని ఇతరుల కంటే భిన్నంగా ఆఫర్లు ప్రకటించేందుకు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సీజన్‌లో వస్త్ర వ్యాపారానిదే అగ్రస్థానం. శ్రీకాకుళం నగరంలో చిన్న, పెద్ద వస్త్ర దుకాణాలు సుమారు 100 వరకు ఉంటాయి. 300కు పైగా బంగారం షాపులు ఉన్నాయి. ప్రముఖ కార్పొరేట్ సంస్థలకు చెందిన మాల్స్ ఉన్నాయి. వీటితో పాటు నరసన్నపేట, టెక్కలి, పలాస, సోంపేట ప్రాంతాల్లోనూ పెద్ద సంఖ్యలో వస్త్ర, బంగారు దుకాణాలు ఉన్నాయి. పండగ వస్తుందంటే వీటన్నింటికీ డిమాండ్ ఎక్కువే. దీంతో వ్యాపారులు భారీ ఆఫర్లు పెట్టి క్యాష్ చేసుకుంటున్నారు.

**సిక్కోలు కిటకిట**

శ్రీకాకుళం నగరంలో షాపింగ్ మాల్స్, వస్త్ర దుకాణాలు అధికంగా ఉండే జీటీ రోడ్డు, సూర్యమహల్ జంక్షన్, పాలకొండ రోడ్డు తదితర ప్రాంతాలు సందడిగా మారిపోయాయి. సంక్రాంతి దుస్తుల కొనుగోలు కోసం ఇతర ప్రాంతాల నుంచి నగరానికి పెద్ద సంఖ్యలో వస్తున్నారు. సరిహద్దులోని ఒడిశా నుంచి కూడా ఇక్కడికే వచ్చి షాపింగ్ చేసుకుంటున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే వ్యాపారం నాలుగు నుంచి ఐదురెట్లు అధికంగా పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.వెయ్యి కోట్లకు పైగా వ్యాపారం జరిగే అవకాశం ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వస్తువుల వ్యాపారం అదనం.

**ఆఫర్ మంచిదే కానీ...**

వస్త్రాలు, గృహోపకరణాలు, ఇతర వస్తువులను పండుగ సమయాల్లో తక్కువ ధరలు, ఆఫర్లతో విక్రయిస్తుంటారు. ఇవి సామాన్యులకు కొంత ఊరటనిచ్చేవేననడంలో సందేహం లేదు. అదే సమయంలో వీటి వెనుక చిన్నపాటి మాయాజాలమూ ఉంటోంది. ఆఫర్ల పేరుతో కొన్ని షాపుల యజమానులు నాసిరకం వస్త్రాలు, వస్తువులు అంటగడుతుంటారు. కొందరు చాలా కాలంగా షాపుల్లో ఎవరూ కొనుగోలు చేయకుండా వదిలేసిన వాటిని, కాలం చెల్లిన వాటిని విక్రయిస్తున్నారు. దీనిని గుర్తించలేని వినియోగదారులు మోసపోతున్నారు. ఆఫర్‌తో పాటు నాణ్యత కూడా అత్యవసరమని గుర్తించాలి. ఆఫర్‌పై ఆశతో నాణ్యత లేని వస్త్రాలు , వస్తువులు కొనుగోలు చేసి...ఇబ్బంది పడడకం కంటే...కాస్త భారమైనా అసలు ధర పెట్టి కొనుగోలు చేయడమే మేలన్న సంగతి గుర్తెరగాలి. వాస్తవానికి ఎమ్మార్పీ ధర రూ.2 వేలుగా చూపించి... దానిని రూ.వెయ్యికే విక్రయిస్తారు. దాని అసలు ధర రూ.వెయ్యి దాటి ఉండదనే విషయం తెలుసుకోవాలి. వ్యాపారి ఎవరైనా లాభం చూసుకునే రాయితీలు ప్రకటిస్తారు. సాధారణంగా రూ.100 లాభం వచ్చేచోట రూ.80 వచ్చేలా ఆఫర్ ఇస్తుంటామని, దీని వల్ల ఎక్కువ మొత్తంలో కొనుగోలు జరుగుతుందని..తద్వారా ఆదాయం వస్తుందని ఓ వ్యాపారి చెప్పారు.

**అసలు స్టిక్కర్లు ఉండవు...**

వస్త్ర దుకాణాల్లో ఉత్పత్తి చేసిన కంపెనీలకు సంబంధించిన ఎంఆర్‌పీ స్టిక్కర్లు మాత్రమే ఉండాలనే నిబంధనలు ఉన్నాయి. కానీ వాటిని తీసివేసి... సొంత ఎంఆర్‌పీ స్టిక్కర్లను పెడుతున్నారు. ఇది నేరం కూడా. కొన్ని చోట్ల కిలోల వంతున దుస్తులు అమ్ముతున్నారు. అసలు దుస్తుల నాణ్యత ఎంత? దానికి దుకాణ యజమాని ఎంత రేటు కట్టి విక్రయిస్తున్నారు? తూకం సరిగా ఉందా లేదా? అన్న విషయంపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టడం లేదు

# నైపుణ్యాలు, మౌలిక వసతులతోనే ఆర్థికాభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్టుల్లో భాగస్వాములవుతాం

సీఎం రేవంత్‌తో మైక్రోసాఫ్ట్ చైర్మన్ సత్య నాదెళ్ల

ఏఐ, క్లౌడ్ రంగాల్లో సహకరించాలన్న సీఎం

ఏఐ ప్రాజెక్టులపై ప్రజెంటేషన్ ఇచ్చిన శ్రీధర్‌బాబు

సత్య నాదెళ్ల నివాసంలో గంటకుపైగా భేటీ



హైదరాబాద్, : "ప్రస్తుత, భవిష్యత్తు పారిశ్రామిక అవసరాలకు సరిపడా నైపుణ్యాలను సాధించడంపైనే యువత ఉపాధి అవకాశాలు ఆధారపడి ఉంటాయి. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. నైపుణ్యాలు, మౌలిక సదుపాయాలపైనే ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉంటుంది. అందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆకట్టుకున్నాయి" అని మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల అన్నారు. హైదరాబాద్ వచ్చిన సత్య నాదెళ్లను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్‌లు ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సత్య నాదెళ్లతో గంటకు పైగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీతోపాటు నగరంలో 200 ఎకరాల్లో నిర్మించబోయే ఏఐ సిటీ, ప్రభుత్వ శాఖల్లో ఏఐ సాంకేతికత, ఈ రంగంలో ఉపాధి అవకాశాలపై ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఐటీ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యం, నగరంలో ఏర్పాటవుతున్న అంతర్జాతీయ ఐటీ కంపెనీల వివరాలను తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలను సత్య నాదెళ్ల ప్రశంసించారు. ఉపాధి అవకాశాలు పెంచడంలో స్కిల్స్ వర్సిటీ తెలంగాణను మరోస్థాయికి తీసుకెళ్తుందన్నారు. పరిశ్రమల భాగస్వామ్యంతో దీన్ని ఏర్పాటు చేయడం అద్భుతమైన ఆలోచన అని కొనియాడారు. స్కిల్స్ వర్సిటీతోపాటు యువత నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ సహకారం ఉంటుందని సత్య నాదెళ్ల సీఎం రేవంత్‌రెడ్డికి హామీ ఇచ్చారు. నైపుణ్యాభివృద్ధి, మెరుగైన మౌలిక వసతులే హైదరాబాద్‌ను ప్రపంచంలోని టాప్ 50 నగరాల్లో ఒకటిగా నిలుపుతాయని అభిప్రాయపడ్డారు.

**ఏఐ, జెన్ ఏఐ, క్లౌడ్ రంగాల్లో సహకరించండి: సీఎం రేవంత్**

హైదరాబాద్‌లో ఏర్పాటైన తొలి సాంకేతిక సంస్థల్లో మైక్రోసాఫ్ట్ ఒకటని, ప్రస్తుతం నగరంలో 10 వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తోందని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రంలో 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్‌లోనూ మైక్రోసాఫ్ట్ పెట్టుబడి పెట్టిందన్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా పెట్టుబడులను విస్తరిస్తున్నందుకు సత్య నాదెళ్లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏఐ, జెన్ (జెనరేటివ్) ఏఐ, క్లౌడ్ రంగాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తోందని, దీనికి మైక్రోసాఫ్ట్ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. నగరంలోని మేకగూడ, షాద్‌నగర్, చందన్ వ్యాలీలో మైక్రోసాఫ్ట్ మూడు డేటా సెంటర్లను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇవి కొన్ని నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. దీనిపైనా సమావేశంలో చర్చ జరిగింది. త్వరగా వీటి నిర్మాణ పనులను పూర్తి చేస్తామని సత్య నాదెళ్ల అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# బడిలో బోరు నీరే దిక్కు!

**వేలాది స్కూళ్లలో భగీరథ నల్లాలు నిరుపయోగం**

**కొన్ని విద్యా సంస్థలకు మాత్రమే స్వచ్ఛమైన నీరు**

**చాలా పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లతోనే వెళ్లదీత**

**గురుకులాలు, హాస్టళ్లకు తప్పని ఇబ్బందులు**

**నిర్వహణ లోపమే.. శాపంగా మారిన పరిస్థితి**

**చాలా చోట్ల అపరిశుభ్రంగా వాటర్ ట్యాంకులు**

**బ్లీచింగ్ లేకపోవడంతో నాచు పెరిగి అధ్వానం**

**ప్రైవేట్ భవనాల్లోని గురుకులాలకు కనెక్షన్లే లేవు**

**కలుషిత నీటితో అనారోగ్యం బారిన విద్యార్థులు**

రాష్ట్రంలోని ప్రజలందరికీ పైపులైన్ ద్వారా సురక్షిత తాగునీటిని అందించాలన్న లక్ష్యంతో ప్రారంభమైన పథకం.. మిషన్ భగీరథ. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. వేలాది గ్రామాల్లో పైపులైన్లు, వాటర్ ట్యాంకులను నిర్మించింది. కానీ, చాలా చోట్ల పనులు పూర్తి కాకపోవడం, నిర్వహణ లోపాలు ఈ పథకానికి శాపంగా మారాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలకు మిషన్ భగీరథ కింద పైపులైన్ కనెక్షన్లు ఇచ్చినా.. ఇబ్బందులు తప్పడం లేదు. మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. విద్యార్థులు బోరు నీళ్లు తాగాల్సిన పరిస్థితి ఉంది. ఇటీవల గురుకులాల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న నేపథ్యంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సైతం నీటి స్వచ్ఛతపై అనుమానాలు వ్యక్తం చేశారు. చాలా గురుకులాలకు మిషన్ భగీరథ కనెక్షన్లు లేవని ఓ సమావేశంలో ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలకు మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల ఇచ్చారా? వాటి ద్వారా నీరు అందుంతుందా? లేదా? వంటి అంశాలపై 'ఆంధ్రజ్యోతి' క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. చాలా పాఠశాలలకు నల్లా కనెక్షన్లు లేకపోవడం, ఉన్న వాటి ద్వారా నీళ్లు రాకపోవడం, అపరిశుభ్ర ట్యాంకులు, బోరు నీటినే వినియోగించడం..ఇలా అనేక సమస్యలను గుర్తించింది.

జిల్లాల వారీగా ఇదీ పరిస్థితి

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో 2237 ప్రభుత్వ పాఠశాలలుండగా.. 1307 పాఠశాలలకు మిషన్ భగీరథ పైప్‌లైన్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. మిగతా 930 పాఠశాలల్లో మాత్రం స్థానిక నల్లా కనెక్షన్లు, బోర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. ముఖ్యంగా కామారెడ్డి జిల్లా పరిధిలో 728 పాఠశాలలకు మిషన్ భగీరథ కనెక్షన్లు లేవు. ఇక, ఉమ్మడి జిల్లా పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు కలిపి 77వరకు ఉన్నాయి. వీటిలో 42 గురుకులాలకు ప్రభు త్వ భవనాలు ఉండగా.. మిషన్ భగీరథ కనెక్షన్లతోపాటు ఆర్వో ప్లాంట్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు మాత్రం స్థానిక నల్లాల ద్వారా లేదా బోర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. తాగునీటి కోసం ఎక్కువగా మినరల్ వాటర్‌ను వినియోగిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 105 వసతి గృహాలు ఉండగా.. 50 చోట్ల తాగునీటి సమస్య లేదు. మిషన్ భగీరథ, మున్సిపాలిటీల పరిధిలోని నల్లాల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. మిగతా వసతి గృహాల్లో బోర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో తరుచూ కలుషిత ఆహారం తిని విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు ఆహారంతో పాటు తాగు నీరూ కారణమేనన్న వాదన వినిపిస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలో 271 ఉన్నత పాఠశాలలు, 50 గిరిజన ఆశ్రమ పాఠశాలలు, 14కస్తూర్బా గాంధీ గురుకులాలు, 7 మోడల్ స్కూళ్లు, 2తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గురుకులాలు, 12 ఎస్సీ గురుకులాలు, 23 ఎస్టీ గురుకులాలు, బీసీ గురుకులాలు 2 ఉన్నాయి. అయితే, చాలా పాఠశాలల్లో ప్రహరీ వరకే మిషన్ భగీరథ పైపులైన్లు వేసి.. చేతులు దులుపుకొన్నారు. మన ఊరు – మన బడి పథకం కింద పాఠశాలల్లో సంపులను నిర్మించినా.. నల్లా కనెక్షన్ ఇవ్వక పోవడంతో నిరుపయోగంగానే కనిపిస్తున్నాయి. కొన్నిచోట్ల కనెక్షన్లు ఇచ్చినా.. సక్రమంగా బ్లీచింగ్ చేయకపోవడంతో నాచు పెరిగిపోయి అధ్వానంగా ఉన్నాయి. నిర్మల్ జిల్లాలో 15 ఆశ్రమ పాఠశాలలు, 15 కేజీబీవీ పాఠశాలలు, 3 సోషల్ వెల్ఫేర్ గురుకులాలు, 2 ట్రైబర్ వెల్ఫేర్ గురుకులాలు, 35 పాఠశాలలకు మాత్రమే భగీరథ నల్లా కనెక్షన్లు ఇచ్చారు. ఆసిఫాబాద్ జిల్లాలో 73 గురుకులాలు, 44గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలు, 29 సంక్షేమ వసతిగృహాలు ఉన్నాయి. గురుకులాల్లో ఎక్కడా మిషన్ భగీరథ పైప్‌లైన్ కనెక్షన్లు లేవని విద్యార్థులు చెబుతున్నారు. చాలా చోట్ల బోర్ నీటినే విద్యార్థులు తాగుతుండగా.. కొన్ని చోట్ల వాటర్ క్యాన్లు తెప్పిస్తున్నారు.

అపరిశుభ్రంగా వాటర్ ట్యాంకులు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మోడల్ స్కూళ్లు, కేజీబీవీ స్కూళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టల్, గురుకులాలు, పీఎస్, యూపీఎస్, జడ్పీహెచ్ఎసలు కలిపి మొత్తం 3,092 ఉన్నాయి. వీటిలో 95 శాతం విద్యా సంస్థలకు మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఇచ్చారు. వికారాబాద్ పరిధిలోని జెడ్పీ బాలుర ఉన్న పాఠశాల, బూర్గులపల్లి పాత కలెక్టరేట్‌లో కొనసాగుతున్న ఎస్సీ బాలికల గురుకులం, అనంతగిరిపల్లిలోని ఎస్సీ బాలుర గురుకులం, అనంతగిరిపల్లి జడ్పీహెచ్ఎస, డైట్ సమీపంలోని ఎస్సీ-1 , బీసీ వసతి గృహాలకు మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదు. రంగారెడ్డి జిల్లాలోని కొందుర్గు, చౌదరిగూడ మండలాల్లోని పాఠశాలలకు భగీరథనీరు సరఫరా అవుతున్నప్పటికీ.. ట్యాంకులు అపరిశుభ్రంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో 1,216 పాఠశాలలు ఉండగా.. 100కుపైగా పాఠశాలలకు మిషన్ భగీరథ కనెక్షన్లు ఇవ్వలేదు. కొన్ని చోట్ల బోరు వాటర్‌నే విద్యార్థులు తాగుతున్నారు. గురుకులాల్లో ప్రైవేటు మినరల్ వాటర్ ప్లాంట్ల నుంచి నీరు తెప్పిస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో 1,067 పాఠశాలలు ఉండగా 60 పాఠశాలల్లో మిషన్ భగీరథ కనెక్షన్లు లేవు. దీంతో బోరు నీటినే వినియోగిస్తున్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విభాగంలో 53 గురుకుల పాఠశాలలు, రెండు కాలేజీలున్నాయి. వీటిలో పక్కా భవనాలు ఉన్న వాటికి మాత్రమే మిషన్ భగీరథ కనెక్షన్లు ఇచ్చారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాల్లో బోరు నీటిని వినియోగిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 3,309 ప్రభుత్వ పాఠశాలలు, 282 వివిధ సంక్షేమ, గురుకుల హాస్టళ్లు, 67 కేజీబీవీలు, 35 మోడల్ స్కూళ్లు ఉండగా.. అన్నింటికీ మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఉన్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 2617 పాఠశాలలు, 56 కేజీబీవీలు, 97 గురుకుల పాఠశాలలు, 184 వసతి గృహాలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఉన్నాయి. వంటలు చేసేందుకు ఆ నీటినే వినియోగిస్తున్నారు.

నిర్వహణ లోపాల వల్లే ఇబ్బందులు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3,204 ప్రభుత్వ పాఠశాలలు, 288 సంక్షేమ హాస్టళ్లు, 196 గురుకులాల ఉండగా.. అన్నింటికీ మిషన్‌భగీరథ నీటి కనెక్షన్లు అధికారికంగా ఇచ్చారు. కానీ నిర్వహణ లోపాలతో చాలా చోట్ల భగీరథ నీరు సరఫరా కావడం లేదు. ప్రధానంగా హాస్టళ్లలో ఈ సమస్య ఉంది. ఉమ్మడి జిల్లాలోని సగానికిపైగా హాస్టళ్లకు భగీరథ నీరు అందడం లేదు. పాఠశాలల్లోనూ భగీరథ నీటి సరఫరాలో లోపాలున్నాయి. అయితే స్కూళ్లలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు ఉండడంతో తాగునీటి సమస్య తలెత్తడం లేదు. గురుకులాల్లో బోరు బావుల నీటిని ఆర్వో ప్లాంట్ల ద్వారా శుద్ధి చేసి వినియోగిస్తున్నారు. నల్లగొండ జిల్లా ఉరుమడ్ల బీసీ హాస్టల్‌కు మిషన్‌భగీరథ కనెక్షన్ లేదు. స్థానికంగా ఉన్న బోరుబావి నీటిని వాడుతున్నారు. దేవరకొండ, చందంపేట మండలాల్లోని హాస్టళ్లకు మిషన్ భగీరథ కనెక్షన్లు ఇవ్వపోవడంతో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసుకొని బోరు నీటిని శుద్ధి చేస్తున్నారు. శాలిగౌరారం జడ్పీహైస్కూల్, మాదారం ఎస్సీకాలనీ, అడ్డూరు, జంగాలవారిగూడెం ప్రైమరీ స్కూళ్లకు మిషన్‌భగీరథ కనెక్షన్లు లేవు. భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో ఏడు పాఠశాలలకు నల్లా కనెక్షన్లు లేవు.

అస్తవ్యస్తంగా పైపులైన్ల నిర్మాణం

మెదక్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 897, వసతి గృహాలు 54, గురుకులాలు 23, కేజీబీవీ 19, మోడల్ స్కూల్స్ 7 ఉన్నాయి. అయితే, ప్రభుత్వ పాఠశాలలకు కాంట్రాక్టర్లు అస్తవ్యస్తంగా పైపులైన్లు ఏర్పాటు చేయడం, నల్లా కనెక్షన్లు ఇచ్చినా లీకేజీల కారణంగా నీరు సరఫరా కావడం లేదు. చేతి పంపులు, బోర్లు, ఇతర చోట్ల నుంచి నీటిని అందించాల్సిన దుస్థితి నెలకొంది. కొన్ని చోట్ల నల్లా నీళ్లు ఉదయమే వస్తుండడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు వచ్చేలోగానే సరఫరా నిలిచిపోతోంది. దాంతో చాలా పాఠశాలల్లో భగీరథ నీటిని వాడడం లేదు. సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలన్నింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చారు.

